# కర్నూలు । నంద్యాల
# వార్త

8 జనవరి , 2025 బుధవారం పేజీలు 4


## ఇస్తేమా ప్రార్థనాలను పర్యవేక్షణ చేసిన జిల్లా ఎస్పీ - ఆదిరాజ్‌సింగ్ రాణా

**: పెద్దమదరసా సమీపంలో ఇస్తేమా ప్రార్థనాల ఏర్పాటుకు భారీ బందోబస్తూ**

**: 400లకు పైగా సిబ్బందిని నియమించాం**



**ఆత్మకూరు,జనవరి07,ప్రభాతవార్త:** మైనర్టీ సోదరులు రాయలసీమ ప్రాంతంలోని పవిత్రమైన దైవ కార్యక్రమాని నిర్వహించుకునేందుకు ఆత్మకూరు పట్టణంలో ఇస్తేమా ప్రార్థన ఏర్పాట్లపై నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్, ఆత్మకూరు పోలీసు సబ్ డివిజనల్ అధికారి డిఎస్పీ రామాంజి నాయక్ ప్రార్థన జరిగే ప్రాంతాని పర్యవేక్షణ చేశారు. ముందుగా ట్రాఫిక్ అంతరాయం లేకుండా పోలీసు సిబ్బంది ఎప్పటికప్పుడు నిఘా ఉంచే విదంగా చొరవ తీసుకున్నట్లు తెలిపారు. మత పెద్దలతో కలసి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంగళవారం నుంచి మూడు రోజుల పాటు జరిగే ఇస్తేమా ప్రార్థనాలపై పోలీసు సిబ్బంది పనితీరుపై పర్యవేక్షణ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ నంద్యాల జిల్లా పరిధిలోని శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలోని పెద్దమదరసా సమీపంలో దాదాపు 300ల ఎకరాల విస్తీర్ణంలో రాయలసీమ ప్రాంతంలోని కడప, చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లాలకు చెందిన ముస్లిం సోదరులు దాదాపు 2లక్షలకు పైగా తరలి రానున్నట్లు అంచన వేయడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా ఈ ప్రార్థనాలకు వచ్చే ముస్లిం సోదరులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తును ఏర్పాటు చేయడ జరిగిందన్నారు. ఈ మూడు రోజులు జరిగే ప్రార్థనాలలో దాదాపు 400లకు పైగా పోలీసు సిబ్బంది విదులు నిర్వహిస్తున్నారని వివరించారు. ఈ సమావేశంలో ఆత్మకూరు అర్బన్ సిఐ డి.రాము, రూరల్ సిఐ సురేష్‌కుమార్ రెడ్డి, ఎస్ఐ వెంకటనారాయణరెడ్డి, హుసేన్‌బాష, మైనార్టీ సోదరులు నూర్‌బేగ్, గౌస్‌లాజం, నంద్యాల జిల్లా మైనార్టీ సెల్ అధికార పార్టీ నాయకులు కలిముల్లా, మోటర్ షఫివుల్లా, శాలిపైల్వాన్, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ గైనిక్ విభాగంలో అన్ని సదుపాయాలతో.. హెచ్‌ఎంపివి వార్డు ఏర్పాటు

**: ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు**

**కర్నూలు హాస్పిటల్, జనవరి 7, ప్రభాతవార్తః** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఓల్డ్ గైనిక్ విభాగంలో 20 పడకలతో అన్ని సదుపాయాలతో హెచ్‌ఎంపివి వార్డు ఏర్పాటు చేయడం జరిగిందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు తెలిపారు. కేసుల దృష్ట్యా ఆసుపత్రిలో హెచ్‌ఎంపివి వైరస్‌ను ఎదుర్కొవడానికి ముందుజాగ్రత్త చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో ఇప్పటి వరకు ఎలాంటి హెచ్‌ఎంపివి వైరస్ కేసు నమోద కాలేదన్నారు. హెచ్‌ఎంపివిపై వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వైద్యసిబ్బందికి అదేశాలు ఇచ్చారు. ప్రజలు ప్రతిఒక్కరు మాస్కులు ధరించి శానిటైజర్‌లను ఉపయోగించాలని కోరారు. వీలైనంతవరకు ఈ వైరస్ నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించారు. ఈకార్యక్రమానికి డిప్యూటి సూపరింటెండెంట్‌లు డా.సీతారామయ్య, డా.శ్రీరాములు, సిఎస్ఆర్‌ఎంఒ వెంకటేశ్వర్‌రావు, మైక్రోబయాలజి హెచ్‌ఓడి డా.రేణుక దేవి, అనస్తిషియా ప్రొఫెసర్ డా.సుధీర్, ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ డా.శివబాల నగాంజన్, డా.కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అ(ప్నా)క్రమాల్లో.. మిన్న..!



- పైకి నీతిమంతుడిలా మాటలు
- మూడోకంటికి తెలియకుండా అ(ప్నా)క్రమ దందాలు
- ముఖ్య అనుచరులతో పనులు చక్క(కూడ)బెట్టుకుంటున్నాడా.?
- కీలక శాఖల అధికారులను గుపెట్లో పెట్టుకున్న నాయకుడు
- ఎమ్మిగనూరులో అ(ప్నా)వినీతి పర్వం

"ఆయన మాటల్లో నీతి జాలువారుతోంది.. చేతల్లో మాత్రం అవినీతి కట్టలు తెంచుకుంటుంది.. పైకి పెద్ద మనిషిలా చెలా(మణి) అవుతుంటాడు.. లోలోపల అక్రమార్జనే ధ్యేయంగా పని చేస్తుంటారు.. చేతికి ఎక్కడా అక్రమాల (మట్టి) అంటించుకోరు.. దందాలన్నీ ముఖ్య అనుచరులతో చేయిస్తుంటారు.. వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటాడు.. ఈనేత దారిలోనే అనుచరులు నడుస్తూ.. దందాల పేరిట ప్రజలను, వ్యాపారులను, ఉద్యోగులను పీడిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి."

**ఎమ్మిగనూరు క్రైం ,జనవరి 07 ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు నియోజకవర్గానికి చెందిన ఓ అప్నా నాయకుడు అక్రమార్జనలో దూసుకెళుతున్నాడు. పార్టీ అధికారంలోకి వచ్చాక కొంతకాలంగా ప్రజా ప్రతినిధి పేరును అడ్డుపెట్టుకుని పెద్ద ఎత్తున అక్రమాలకు తెరలేపాడు. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలనే సిద్ధాంతాన్ని ఒంట బట్టించుకున్న ఈ నేత ..పదవి ఉన్నప్పుడే అందినకాడికి దోచుకుందామన్నట్లుగా గత కొన్ని నెలలుగా అదే పనిలో ఉన్నాడు. భూ దందాలు, మట్టి, ఇసుక మాఫీయా, ప్రభుత్వ ఉద్యోగులు ,మద్యం దుకాణా దారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కాం ట్రాక్టర్లు, చివరికి కోళ్ల ఫారం దుకాణాల నుంచి కూడా అక్రమ వసూళ్లు, తమవారికే కాంట్రాక్టులు ఇలా ఒకటేమిటి..ప్రతి దాంట్లోనూ దోపిడికి దిగినట్లు సమాచారం. ఈ అప్నా నాయకుడి తరుపున అక్రమ వ్యవహారాలన్నీ ఆయన ముఖ్య అనుచరులతో చక్క(కూడ) బెడుతుంటారు. నియోజకవర్గంలో రోడ్లు, ప్రభుత్వ భవనాల నిర్మాణాలు సహా ఎలాంటి అభివృద్ధి పనుల కాంట్రాక్టులైనా సరే వీళ్లు చెప్పిన వారికే ఇవ్వాలంటా.నియోజకవర్గంలో ఎవరైనా రియల్ ఎస్టేట్ వెంచర్లు వేసుకోవాలన్నా, నిర్మాణాలు చేపట్టాలన్నా ముందుగా ఈ అప్నా దర్శనం చేసుకుని, వారి అడిగినంతా సమర్పించుకోవాలంటా.లేదంటే ఏ ఒక్కదానికి అనుమతులు లభించవంటా.? రెవిన్యూ, సబ్ రిజిస్ట్రార్ తదితర కీలక శాఖల అధికారులను గుపెట్లో పెట్టుకుని అవినీతి దందాలకు తెగబడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**-ముందుగానే మాట్లాడుకున్నారా..?**

కీలకమైన ఎమ్మిగనూరు రెవిన్యూ అధికారిగా పనిచేయాలని ప్రతి అధికారి కోరుకుంటారు. కానీ అందరికీ సాధ్యంకాదు. సంబంధిత ప్రజా ప్రతినిధి సిఫారసు చేస్తేనే ఆ పోస్టు దక్కుతుంది. కానీ ఇక్కడ ప్రజా ప్రజానిధి పేరును వాడుకొని ఎమ్మిగనూరు మండల రెవిన్యూ కారాల్యయానికి రెవిన్యూ అధికారితో అప్నా నాయకుడు ముందుగానే మాట్లాడుకున్నారా.? భూములతో పాటు, ఇతర అంశాల్లో ఇచ్చిపుచ్చుకునే విషయంలో ఏకాభిప్రాయానికి వచ్చారా.?

• వివరాలు 2లో

## సబ్‌రిజిస్టర్‌గా.. అరుణ్‌కుమార్

**– సబ్ రిజిస్టర్ హాజీమియాపై సస్పెన్షన్ వేటు మరో ముగ్గురి అధికారులపై వేటు..**



**ఆదోని,జనవరి 7,ప్రభాతవార్త** మండగిరిలో కోట్లు విలువ చేసే భూమిని నకిలీ ధృవీకరణ పత్రాలతో రిజిస్టర్ చేయడంతో బాధితులు సబ్‌రిజిస్టర్ అధికారులపై కేసు నమోదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్టర్ హాజీమియా,సీనియర్ అసిస్టెంట్ ఈరన్న, జూనియర్ అసిస్టెంట్ రమేష్‌లపై సస్పెన్షన్ వేటు పడింది. దీంతో సబ్‌రిజిస్టర్ ఆఫీసర్‌గా అరుణ్‌కుమార్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ అధికారి ఆస్పరి నుండి ఆదోని సబ్ రిజిస్టర్‌గా బాధ్యతలు తీసుకున్నారు.

## అక్రమ రిజిస్ట్రేషన్‌లో ఐదు మంది అరెస్ట్

**– పరారీలో మరో ఐదు మంది**

**ఆదోనిటౌన్, జనవరి07, ప్రభాతవార్త;** బతికున్న ఎగ్గటి ఈశ్వరయ్య పేరుతో నకిలీ మరణ సర్టిఫికెట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌తో రూ.35 కోట్ల విలువ చేసే 6.51 ఎకరాల భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న కేసులో పది మందిపై టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు అందులో ఐదు మందిని మంగళవారం అరెస్టు చేయగా, మరో ఐదు మంది పరారీలో ఉన్నారని టూటౌన్ సీఐ సూర్యమోహన్‌రావు తెలిపారు. అరెస్టు అయిన వారిలో రిజిస్ట్రేషన్ కార్యాలయంలోనీ సీనియర్ అసిస్టెంట్ ఈరన్న, జూనియర్ అసిస్టెంట్ రమేష్, డాక్యుమెంట్ రైటర్లు షేక్ మహబూబ్, షేక్ షబ్బీర్, విట్‌నెస్ ఇజాస్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. పరారైన వారిలో సబ్ రిజిస్టర్‌హాజిమియా, రిజిస్ట్రేషన్‌చేయించిన వారు ఎగ్గటి ఆముదాల భాస్కర్, చేసుకున్నవారు చాకలి ఈరన్న, సాక్షులు ఈరన్న, లోకనాథ్‌రెడ్డి పరారీలో ఉన్నారని తెలిపారు. త్వరలో ఐదు మందిదినని కూడా పట్టుకుంటామని సీఐ తెలిపారు.



## ఎక్సైజ్ కనుసన్నల్లో.. బెల్ట్‌షాప్‌లు..!

- ఆ వైన్‌షాప్‌కు షరతులు వర్తించవా..
- ఎవరి వాటా ఎంత లెక్కలు తేలేదేన్నడు
- స్పందించని జిల్లా అధికారులు
- ఎవరికెంత ముడుపులు.. నెల నెల వెలుతున్నాయా..?
- ఆలూరులో ఆ వైన్‌షాప్ పై ఎక్సైజ్ అధికారులకు అంత ప్రేమెందుకో..!
- ఎక్సైజ్ పుణ్యమా అని ఆ వైన్‌షాప్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా..!

**ఆలూరు రూరల్, జనవరి6, ప్రభాతవార్త:** ఆలూరులో ప్రధాన రహదారిలో ఏర్పాటుచేసిన వైన్‌షాప్ నుంచి బెల్ట్‌షాప్‌లకు విచ్చలవిడిగా మద్యం తరలిస్తున్నప్పటికి ఎక్సైజ్ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడడంలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఇందులో ప్రధానంగా ఆ వైన్‌షాప్ యజమాని ఎక్సైజ్ కార్యాలయానికి దాదాపుగా 28 సంవత్సరాలుగా వాహనాన్ని అద్దెకు ఇవ్వడంతోపాటు అటు రాజకీయంగా గతంలో ఇక్కడ పనిచేసిన అధికారుల అండదండలతో ఆయన వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోందని చెప్పుకోవచ్చు. అలాగే ప్రభుత్వం ఇప్పటి వరకు వైన్‌షాప్‌లకు సిట్టింగ్ రూమ్‌లకు ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదు అయితే ఆ వైన్‌షాప్ యజమాని దర్జాగా షాప్ ముందే మందుబాబులకు చైర్లువేసి సిట్టింగ్ ఏర్పాటు చేశారు. ప్రభుత్వ నిబంధలనల ప్రకారం వైన్‌షాప్‌ను ఆలయాలకు, స్కూళ్లకు, విద్యార్థులు ఉండే హాస్టల్‌కు, ప్రజ నివాసాలకు సమీపంలో ఏర్పాటు చేయకూడన్న నిబంధనలు ఉన్నప్పటికి అవేమి పట్టించుకోకుండా వైన్‌షాప్‌ను ఏర్పాటు చేసి వ్యాపారం నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా ప్రధానంగా ఆ రహదారిలో పల్లెలు అయినటువంటి ముద్దనగిరి, కురుకుంద, కరిడిగుడ్డం, బిల్లేహాల్, అరికెర తదితర గ్రామాలకు యథేచ్ఛగా రాత్రిపూట బెల్ట్‌షాప్‌లకు అక్రమంగా మద్యం తరలిస్తున్న అలాగే ఆ వైన్‌షాప్ యజమానికి కర్నాటకలో ఉన్నటువంటి బార్ అండ్ రెస్టారెంట్‌కు ఇక్కడ తక్కువకు దొరికే మద్యాని అక్కడికి తరలిస్తు యథేచ్ఛగా విక్రయిస్తున్నా ఆ వైన్‌షాప్ వైపు ఎక్సైజ్ అధికారులు కన్నెత్తి కూడ చూడకపోవడం పై పలు విమర్శలకు తావిస్తుంది. అయితే వైన్‌షాప్‌లకు నిర్వాహకులకు ప్రభుత్వం కమిషన్ తక్కువ ఇస్తుండడంతో ఇలా అడ్డదారులు తొక్కుతున్నారని అంతేకాకుండా ఎక్సైజ్ అధికారులకు కూడా టార్గెట్ ఉండడంతో బెల్ట్‌షాప్‌లను ప్రోత్సహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఆ ఒక్క వైన్‌షాప్ పై ఎక్సైజ్ అధికారులు ఎందుకంత ప్రేమ చూపిస్తున్నారో అర్థంకావడంలేదు. ఆ వైన్‌షాప్ పై చర్యలు తీసుకోకపోవడంలో ఎవరికెంత వాటాలు, మామ్ముళ్ల వెలుతున్నాయో విచారణ చేస్తే నిజాలు బయటకు వస్తాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు దీని పై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అడ్డగోలుగా.. నర్సింగ్ పరీక్షలు

- : అరగంట నుండి గంట ఆలస్యంగా నిర్వహణ
- : పాస్ వర్డ్ వచ్చిన అరగంట తర్వాత పేపర్లు డిస్ట్రిబ్యూషన్
- : ఆ సమయంలో క్వశ్చన్ పేపర్స్ బయటకు వెళ్తున్నట్లు అనుమానాలు
- : ఇదో రకం అఫీషియల్ పేపర్ లీకేజ్..?
- : బయటి వ్యక్తులతో కుమ్మక్కయ్యారంటూ ఆరోపణలు

**రాష్ట్రంలో జరుగుతున్న జనరల్ నర్సింగ్ సంవత్సరాంతపు పరీక్షలు అడ్డగోలుగా నిర్వహిస్తున్నారు. పరీక్షలకు సంబంధించి షెడ్యూల్ ఉన్నప్పటికీ అధికారులు వారి ఇష్ట ప్రకారం సమయపాలన లేకుండా వ్యవహరిస్తున్నారు. ఇదంతా కొన్ని నర్సింగ్ స్కూల్స్ తో కుమ్మక్కు అయినందుకే జరుగుతుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితి ఒక్క కర్నూల్లోనే కాదు... రాష్ట్రవ్యాప్తంగా పరీక్షలు సమయపాలన లేకుండా ఇష్టానుసారంగా జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితులతో అధికారులు పరీక్షకు ముందు అరగంట పేపర్ లీక్ చేస్తున్నారా..? అనే చర్చ కూడా జరుగుతుంది.**



**కర్నూలు, జనవరి 7, ప్రభాతవార్త :** రాష్ట్రంలో జనరల్ నర్సింగ్ సంబంధించి సంవత్సరాంతపు పరీక్షలు ఈనెల 3వ తేదీ నుండి ప్రారంభమయ్యాయి. 11వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. సాధారణంగా పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరపాలని షెడ్యూల్ ఇచ్చారు. కానీ కర్నూలు నగరంలోని జనరల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు జరిగిన అన్ని పరీక్షలను 9 గంటలకు కాకుండా అరగంట నుంచి గంట ఆలస్యంగా ప్రారంభించారు. అదేవిధంగా పరీక్ష కూడా 12 గంటలకు ముగించకుండా ఒంటిగంట వరకు నిర్వహిస్తున్నారు. ఒకరోజు కాదు ప్రతిరోజు ఇదే పరిస్థితి ఇక్కడ కొనసాగుతోంది. ఈ విషయంలో పలు విభిన్న కథనాలు వైరల్ అవుతున్నాయి. రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ నుండి పరీక్ష క్వశ్చన్ పేపర్ కు సంబంధించి పాస్ వర్డ్ 9 గంటలకు వస్తుంది. 9 గంటలకు విద్యార్థులు పరీక్ష హాల్లో కూర్చున్న తర్వాత పేపర్ ప్రింటింగ్ తీసి ఐదు, పది నిమిషాల్లో వారికి అందించాల్సి ఉంటుంది. కానీ 9 గంటలకు జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ మొబైల్ ఫోన్ కు పాస్వర్డ్ వస్తుంది. ఆయన ఆ పాస్వర్డ్ సంబంధిత స్టాఫ్ కు ఇస్తారు. వారు అరగంట నుంచి 45 నిమిషాలు ఆలస్యంగా పేపర్లు ఇస్తున్నారు. ఈలోపు పేపర్లు ప్రింట్ తీసి కొన్ని కాలేజీల యాజమాన్యాలకు ఇస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి.అక్రమంలో సదరు క్వశ్చన్ పేపర్ సంబంధించిన సమాచారం కొందరు విద్యార్థులకు చేరిపోతుంది. వారు ఆన్సర్లు ప్రిపేర్ అయి పరీక్షలు రాస్తున్నారు. అయితే సదరు పేపర్లో ఉన్న సమాచారం కేవలం కర్నూలు జనరల్ ఆస్పత్రి వరకే వెళుతుందా లేక ఇంటర్నెట్ ఆధారంగా రాష్ట్రమంతా వ్యాపిస్తుందా అనేది తెలియాల్సి ఉంది. పాస్ వర్డ్ పరీక్ష సయం కన్నా ముందుగా ఇస్తే ఇలాంటి అక్రమాలు జరుగుతాయనే ఉద్దేశంతో డిఎంఈ కచ్చితంగా 9 గంటలకు పాస్ వర్డ్ ఇస్తుంది. అయితే కొందరు పరీక్షలు ఆలస్యంగా నిర్వహిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

**వివరణ..** కర్నూలు జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లను జనరల్ నర్సింగ్ పరీక్షలు ఆలస్యంగా జరపడంపై ప్రభాతవార్త వివరణ కోరగా... కర్నూలు జనరల్ హాస్పిటల్ పరిధిలో జరుగుతున్న జిఎన్ఎమ్ పరీక్షలు ఆలస్యంగా జరుగుతున్న విషయం వాస్తవమేనని తెలిపారు. డిఎంఈ కార్యాలయం నుంచి తన మొబైల్ కు 9 గంటలకు క్వశ్చన్ పేపర్స్ కు సంబంధించిన పాస్వర్డ్ వస్తుందన్నారు. తాము సదరు క్వశ్చన్ పేపర్ ప్రింట్ అవుట్ లు తీయడానికి సమయం పడుతుందని చెప్పారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా అరగంట ఆలస్యం గా పరీక్ష ప్రారంభిస్తే అరగంట ఆలస్యంగా పరీక్ష సమయం పొడిగిస్తున్నామన్నారు. అదేవిధంగా ఎంత సమయం ఆలస్యమైతే అంత సమయం విద్యార్థులకు ఇస్తున్నామన్నారు. ఈ పరిస్థితి ఎంతవరకు సమంజసం అన్న విషయంపై... తమ సమస్యలు తమకున్నాయని ఆలస్యం జరుగుతుందని వివరణ ఇచ్చారు. పరీక్ష నిర్వహణకు ముందు క్వశ్చన్ పేపర్స్ బయటకు వెళ్తున్నాయి అనే విషయాన్ని ఆయన ఖండించారు.

## వైసీపీ కార్యకర్త మృతికి మాజీ ఎమ్మెల్యే.. కాటసాని రామిరెడ్డి సంతాపం

**బనగానపల్లె, జనవరి7, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణం కొండపేటకు చెందిన వైసీపీ కార్యకర్త మహబూబ్ హుస్సేన్(48) గుండెపోటుతో మంగళవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మృతుడి స్వగృహానికి వెళ్లి మహబూబ్ హుస్సేన్ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. మాజీ కాటసాని రామిరెడ్డి వెంట సుబ్బారెడ్డి, వైసీపీ మైనార్టీ నాయకులు ఉన్నారు.



## ఇస్తేమా ప్రార్థనలో.. పటిష్టమైన పోలీసు భద్రత..!

• వివరాలు 4లో

## విద్యార్థి.. ఆత్మహత్యాయత్నం

**: ఎంఎల్ సీ చేయించకుండా ట్రీట్మెంట్ చేయించిన వైనం**

**ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూల్లో ఓ విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అక్కడ అధ్యాపకులు మందలించడమే అందుకు కారణంగా తెలుస్తోంది. వివరాలు ఇలా ఉన్నాయి.**

**కర్నూలు, జనవరి 07, ప్రభాత వార్త :** కర్నూలు జిల్లా కాల్వబుగ్గ లో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి పాఠశాలలో పర్మిషన్ తీసుకోకుండా బయటికి వెళ్లినట్లు తెలుస్తోంది. దీంతో అక్కడ అధ్యాపకులు అతని మందలించినట్లు సమాచారం. మనస్థాపానికి గురైన ఆ విద్యార్థి ఆదివారం బాత్రూంలో క్లీన్ చేసే హార్పిక్ లిక్విడ్ ను తాగాడు. అతనిని కర్నూలు నగరంలోని విజయ హాస్పిటల్ కి తీసుకువచ్చి ట్రీట్మెంట్ ఇప్పించారు. అయితే ఆత్మహత్యాయత్నం కావడంతో మెడికో లీగల్ కేసు నమోదు చేయించాల్సి ఉంటుంది. కానీ ఎలాంటి ఎమ్మెల్సీ చేయించకుండానే ట్రీట్మెంట్ చేయించారు. పాఠశాల ప్రిన్సిపల్ సైతం హాస్పిటల్ కి వెళ్లి పరిస్థితి సమీక్షించారు. కాగా ఈ విషయం వెలుగులోకి రాకుండా పూర్తిస్థాయిలో జాగ్రత్తలు తీసుకున్నారు. కళాశాలలో అధికారులు అధ్యాపకుల మందలింపులే ఆత్మహత్యయత్నానికి కారణంగా తెలుస్తోంది. పాఠశాల యాజమాన్యం తప్పు లేకుంటే విషయం బయటకు రాకుండా చూడాల్సిన అవసరం ఏంటి అని విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

**వివరణ..** ఈ విషయంపై పాఠశాల ప్రిన్సిపల్ ప్రసాద్ ను వివరణ కోరగా... ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విద్యార్థి చదువులో చురుకుగా ఉంటాడన్నారు. తల్లిదండ్రుల మందలింపు కారణంగా ఆత్మహత్యాయత్నంగా హార్పిక్ లిక్విడ్ తాగాడన్నారు. అది కూడా కేవలం తల్లిదండ్రులను బెదిరించేందుకు కొద్దిగా తీసుకున్నాడే గాని ఆత్మహత్యాయత్నం కాదన్నారు. విజయ హాస్పిటల్లో ట్రీట్మెంట్ చేయించారనే విషయంపై ఆయన మాట్లాడుతూ... తాము ట్రీట్మెంట్ చేయించలేదని తమ పాఠశాల విద్యార్థి హాస్పిటల్లో ఉన్నాడంటే వెళ్లి పరామర్శించామన్నారు.

## సబ్ రిజిష్టారు అబ్దుల్ సత్తార్ సస్పెషన్



**నంద్యాల, జనవరి 7,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల సబ్ రిజిష్టారుగడా పని చేస్తున్న నాయక్ అబ్దుల్ సత్తారును సస్పెషన్ చేస్తు కర్నూలు జిల్లా రిజిస్టారు ఉత్తర్వులు జారీ చేశారు. కోర్టు స్టే పరిదిలో ఉన్న నంద్యాల్లో ఒక అస్థిని రిజిస్టేషన్ చేయడము ఈ వేటుకు గురియ్యారు. ఈమన అళ్లగడ్డ నుండి నంద్యాలకు బదలీ అయినప్పుడు కూడా పలుచ వివాదాలు చెలరేగాయి.దీనికి తోడు అయన నంద్యాల లోకల్ అంటు వివాదాలు రూపారు. ఇలాంటి తరుణంలో కోర్టు పరిదిలో ఉన్న దానిని రిజిస్టేషన్ చేయడముతో కర్నూలు రిజిస్టేషన్ అండ్ స్టాంప్స్ డిఐజి సోమవారము సాంత్రము సత్తారుసస్పెషన చేస్తు ఉత్వర్వులు జారీ చేశారు. సస్పెషన్ ఉన్నంత వరకు హెడ్క్వార్టర్స్ వదిలి బయటికి వెళ్లరాదని అదేశించారు.

## అప్పుల బాధతో.. వ్యక్తి ఆత్మహత్య

**బనగానపల్లె, జనవరి7, ప్రభాతవార్త:** అప్పులు తీర్చలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పలుకూరు గ్రామంలో చోటు చేసుకుందని నందివర్గం ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు పలుకూరు గ్రామానికి చెందిన తిప్పావతి పుల్లయ్య(62) అనే వ్యక్తి పలుకూరు గ్రామ పంచాయతీ బోర్డులో బిల్ కలెక్టర్‌గా కాంట్రాక్టర్ పద్దతిలో పనిచేస్తున్నాడన్నారు. మృతుడికి గ్రామంలో అప్పులు అధికంగా కావడంతో తాగుడికి బానిసై పనిచేసే ఉద్యోగం జీతం డబ్బులు సరిపోవడంలేదని మనస్థాపం చెంది సోమవారం రాత్రి పలుకూరు గ్రామంలోని పంచాయతీ ఆఫీస్ దగ్గర పురుగు మందుతాగడన్నారు. ఇది గమనించిన స్థానికులు పుల్లయ్యను చికిత్స కొరకు కర్నూలు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కోలుకోలేక మంగళవారం మృతి చెందాడన్నారు. ఈ మేరకు మృతుడి కుమారుడు సురేష్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య తెలిపారు.

## నంద్యాల రూరల్ మండల తాసిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి ఫరూక్



**నంద్యాల, జనవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి**

జనాభా ప్రాతిపదికన మేరకు నంద్యాల అర్బన్ మండల తాసిల్దార్ కార్యాలయాన్ని సత్వర రెవెన్యూ సర్వీసుల సౌలభ్యం కొరకు రెండు భాగాలుగా విభజించి రూరల్ మండల తాసిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. మంగళవారం స్థానిక అర్బన్ తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటైన రూరల్ మండల తాసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫారుక్ మాట్లాడుతూ నంద్యాల పట్టణం జిల్లా కేంద్రమైన తర్వాత జనాభా అధికమైన నేపథ్యంలో రూరల్, అర్బన్ మండలాలుగా విభజించి ప్రజలకు రెవెన్యూ సర్వీసులను సరళీతరం చేసేందుకు రూరల్ తాసిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గతంలో నంద్యాల పట్టణ కేంద్రంలో అనేక మంది మేధావులు, అధికారులు పనిచేసి అభివృద్ధి చేశారన్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి అన్ని కార్యాలయాలు ఒకే ప్రదేశానికి తీసుకువచ్చి ప్రజలకు అందుబాటులో ఉండాలని మంత్రి తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. రాయలసీమ జిల్లాలలో నంద్యాల జిల్లాకు మంచి పేరు ఉందని ప్రజలు, అధికారులు సహకరించి జిల్లాను అభివృద్ధి చేయాలని మంత్రి ఈ సందర్భంగా కోరారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల మండలంలో 20 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని భూ సంబంధిత దరఖాస్తులు, ఇతర సర్వీసులకు సంబంధించిన అంశాలు అధికంగా ఉన్న నేపథ్యంలో నంద్యాల రూరల్ మండల ఏర్పాటుకు నిమిత్తం ప్రభుత్వం అంగీకరించిందన్నారు. ఈ మేరకు మంత్రి చేతుల మీదుగా నంద్యాల అర్బన్ తాసిల్దార్ కార్యాలయ భవన ప్రాంగణంలోనే రూరల్ మండల కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేసుకున్నామన్నారు. రూరల్ మండల కార్యాలయ పరిధిలో 13 రెవెన్యూ గ్రామాలు వస్తాయన్నారు. మండల పరిధిలోని సచివాలయాలను కూడా అనుసంధానం చేసి అధికారులు, ప్రజలకు అందుబాటులో ఉండి సత్వర సేవలు అందించేందుకు ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ తెలిపారు. అనంతరం మండల కార్యాలయ ఆవరణలో మంత్రి, కలెక్టర్ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఇచ్చిన హామీలు అమలు చేయండి

**తుగ్గలి, జనవరి 7, ప్రభాతవార్త**



ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్ అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పూర్తిగా విఫలం చెందారన్నారు. రైతులకు రూ.20వేలు, ప్రతి మహిళకు ఏటా రూ.18వేలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, యువతకు నిరుద్యోగ బృతితో పాటు ప్రజలకు లెక్కలేనన్ని హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండ మభ్య పెడుతూ కాలం వెళ్లదీస్తున్నారని ధ్వజమెత్తారు. అన్నివర్గాల ప్రజలను నమ్మించి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలను విస్మరించి నయవంచన చేస్తూ వికలాంగుల పించన్లు ఏరివేతకు సిద్ధపడడం చాలా దుర్మార్గమన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో నిర్లక్ష్యం వహిస్తే గత ప్రభుత్వం మాదిరిగానే కూటమి ప్రభుత్వం కూడా ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు సిపిఐ ఆద్వర్యంలో ప్రజాసంఘాలతో కలిసి పెద్దఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

## అద్దె చెల్లించకుంటే షాప్‌ను సీజ్ చేస్తాం

**ఆలూరు రూరల్, జనవరి7, ప్రభాతవార్త:**



ఆలూరు పట్టణంలో ఇండోర్ స్టేడియం పరిధిలో ఉన్న ఆరు షాప్‌ల అద్దె బకాయిలు చెల్లించకుంటే దుకాణాలను సీజ్ చేస్తామని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆఫీసర్ భూపతి హెచ్చరించారు. మంగళవారం స్పోర్ట్స్ దుకాణాల సముదాయాల యజమానులతో ఆయన మాట్లాడుతూ రూ.10లక్షలు దాకా అద్దె రావాల్సి ఉందన్నారు. త్వరలోనే అద్దె చెల్లించనియెడల జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు షాప్‌లను సీజ్ చేస్తామని ఆయన షాప్ యజమానులను హెచ్చరించారు.

## సంక్రాంతికి క్రికెట్ పోటీలు



**కొలిమిగుండ్ల, జనవరి7, ప్రభాతవార్త:**

కొలిమిగుండ్ల మండల పరిధిలోని చింతలాయిపల్లె గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కీ.శే. అంబటి శివశంకర్‌రెడ్డి జ్ఞాపకార్థం సంక్రాంతి పండుగ సందర్భంగా క్రీడాకారులకు క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు కొలిమిగుండ్ల మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ అంబటి గురివిరెడ్డి తెలిపారు. గత సంవత్సరం కూడా సంక్రాంతికి క్రికెట్ పోటీలను నిర్వహించామని అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చింతలాయిపల్లె గ్రామ పరిధిలోని గ్రామాలకు మాత్రమే ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను ఉత్తేజపరచడానికి ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు పోటీల్లో గెలిచినా, ఓడినా విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని ఈ సందర్భంగా అంబటి గురివిరెడ్డి తెలియజేశారు. ఈ మేరకు డోజర్‌తో క్రీడా మైదానాన్ని చదును చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## విత్తన ఉత్పత్తిపై రైతు కేంద్ర సిబ్బందికి అవగాహన సదస్సు

**నందికొట్కూరు, జనవరి 7, ప్రభాతవార్త:**

స్తానిక కార్యాలయంలో గ్రామీణ విత్తన విత్పత్తి పథకంపై రైతు సేవ కేంద్రం సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు సి. విజయశేఖర్ మాట్లాడుతు గ్రామీణ విత్తన ఉత్పత్తి యొక్క ముఖ్య ఉద్దేశం రైతుకి ఫౌండేషన్ సీడ్ ఇచ్చి విత్తన మంచి విత్తనం వరకు రైతులకు అవగాహన కల్పిస్తూ రైతుల దగ్గర పండించి మన వాఆతావరణ పరిస్థిఇ అనుకూలంగా రైతునే విత్తన సమృద్దిగా మార్చి వచ్చిన విత్తనాన్ని రైతులకు సరఫరా చేయడం దీని యొక్క ఉద్దేశ్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారులు పి. షేక్‌షావలి, పీరు నాయక్, టెక్నికల్ వ్యవసాయఅధికారి కలిమున్నసా, రైతు సేవా కేంద్ర సిబ్బంది ఎంపిఓలు పాల్గొన్నారు.




## అ (ప్పా) క్రమాల్లో.. మిన్న.!

(మొదటి పేజీ తరువాయి ) :

రెవిన్యూ అధికారి తప్పులు తేలి కఠిన చర్యలు ఎదుర్కోనాల్సి వస్తే ..వెంటనే అప్పా నాయకుడు రంగంలోకి దిగి ఆయన్ను కాపాడే ప్రయత్నం చేస్తాడా.? సస్పెండ్ చేసే పరిస్థితి వస్తే అడ్డుకుంటారా.? పనిష్మెంట్లు ఇస్తే అవి అమలు కాకుండా కాపాడే బాధ్యత ఆయన తీసకుంటారా.? అందుకే తాము చెప్పే తప్పుడు పనులు చేసేందుకు ఏమాత్రం వెనుకాడని రెవిన్యూ అధికారినే కోరుకున్నాడా..? ఇందుకోసం రెవిన్యూ కార్యాలయాల్లో జరిగే ప్రతి పనీ అప్పాకు తెలిసే జరిగేలా, ముందుగా తమకు సమాచారమివ్వాలని ఆదేశాలు జారీ చేశారా..? అనే చర్చ ప్రజల్లో జోరుగా సాగుతోంది.

**- అందుకే గమ్మునుండి పోయాడా..?**

అక్రమార్కుల స్వార్థంతో ప్రభుత్వ భూముల్లోని గుట్టలు తరిగిపోతున్నాయి. అధికారం చేపట్టిన నాటి నుంచి మండలంలో ఏదో మూల ఎర్రమట్టి తవ్వకాలు కొనసాగుతూనే ఉన్నాయి. అక్రమార్కులు ప్రభుత్వ భూముల్లోని, గుట్టలోని మట్టిని తవ్వి సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమార్కులు తమకున్న రాజకీయ పలుకుబడిని ఉపయోగించి ప్రభుత్వ సంపదను కొల్లగొడుతున్నా రెవిన్యూ, గ్రామీణ పోలీసు, మైనింగ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. దీంతో అప్పా అండతోనే మట్టి వ్యాపారం మూడు పువ్వులు..ఆరు కాయలుగా సాగుతుందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత రెవిన్యూ అధికారితో అప్పా నాయకుడితో ముందుగానే మాట్లాడుకొవడంతోనే గమ్మునుండి పోయాడా..? లేక ( న్యూఇయర్ వేడుకల్లో అప్పాతో సత్కరించి ఫోటోలు దిగడం) వలనే గమ్మునుండి పోయాడా అని ప్రజా సంఘాల నాయకులు మండి పడుతున్నారు. ఇలాంటి అధికారులపై జిల్లా అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అయితే విషయంపై రెవిన్యూ అధికారికి ఫోన్ చేస్తే గత వారం రోజులుగా ఫోన్ చేస్తే స్ప oదించం లేదు.

## ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలి



**దేవనకొండ, జనవరి 7, ప్రభాతవార్త**

ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.26వేలు ఇస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశావర్కర్స్ యూనియన్(ఏఐటియుసి)జిల్లా నాయకురాలు రమీజాబి, తులసి, రాధిక, రాధాలు డిమాండ్ చేశారు. మంగళవారం దేవనకొండ పిహెచ్‌సి నందు ఏఐటియుసి ఆద్వర్యంలో ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశావర్కర్స్‌ను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలన్నారు. అంతవరకు కనీస వేతనం రూ.25వేలు ఇవ్వాలన్నారు. మెడికల్ ఉద్యోగులకు వర్తించే అన్ని రకాల సదుపాయాలు ఆశావర్కర్లకు కల్పించాలన్నారు. 8గంటల పని విధానం అమలు చేయాలన్నారు. సాధారణ సెలవులు, వేతనంతో కూడిన మెటర్నటీ సెలవులు ఇవ్వాలన్నారు. ఆశా కార్యకర్తలకు సంబంధం లేని పనులు చేయించరాదని, ఆశా కార్యకర్తలపై రాజకీయ నాయకుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కారం చేయని పక్షంలో భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ నాయకులు నాగవేణి, అనిత, హైమావతి, నిర్మల, కమలాక్షి, కృష్ణవేణి, విజయలక్ష్మి, రాజమ్మ, కాంతమ్మ, జైనబీ, సుజాత, లక్ష్మిప్రసన్న, అనసూయ, సరోజ, అరుణజ్యోతి, మీనా, వరలక్ష్మి, రామక్క, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పంట రుణాలపై అవగాహన

- గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**గడివేముల, జనవరి07, ప్రభాతవార్త;** మండలంలోని మంచాలకట్ట, కొర్రపోలూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో కౌలు రైతులకు పంట రుణాలపై వ్యవసాయ మరియు బ్యాంకర్ల సంయుక్తంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి హేమసుందర్‌రెడ్డి, వ్యవసాయశశఖ మరియు బ్యాంకర్స్ ఆధ్వర్యంలో సంయుక్తంగా రైతు సోదరులకు కౌలు రైతులకు పంట రుణాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఇందులో ముఖ్యంగా పంట సాగు చేయు ఖర్చుల నిమిత్తం కౌలు రైతులు ఎవరైతే విధి విధానాలకు లోబడి ఉన్నారో వారికి పంట రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్స్ ముందుకొచ్చారన్నారు. మండలంలోని 2024 సంవత్సరంలో 1030 మందికి కౌలు కార్డులు జారీ చేశామన్నారు. ఇందులో పూర్తిగా పొలం లేని కౌలు రైతులు 696 మరియు పాక్షికంగా ఉన్న కౌలు రైతులు 334, కౌలు రైతులకు రుణ సదుపాయం కావాలంటే కేసీసీ ఫారంను నింపి వీటికి తోడు కౌలు రైతు ఆధార్‌కార్డు, బ్యాంకు పాసు పుస్తకం, కౌలు కార్డు జత పరచాలన్నారు. అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఈ సమావేశాలు సంయుక్తంగా నిర్వహిస్తామన్నారు రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కారించేందుకే రెవెన్యూ సదస్సులు


**కొత్తపల్లి, జనవరి 7, ప్రభాతవార్త:** రైతుల సమస్యలు పరిష్కారించేందుకే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తహాసిల్దార్ ఉమారాణి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం వద్ద రెవెన్యూ గ్రామ సదస్సు గ్రామ సభ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు గ్రామాల్లోల ఉన్న రైతులు వారి భూ సమస్యలను ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కారించుకోవాలన్నారు, అందులో భాగంగా నిర్వహించిన రెవవెన్యూ సదస్సులో 8 మంది రైతుల నుంచి భూమి కొలతలు, 6 మంది రైతుల నుంచి రైతు పట్టాదారు పాసు పుస్తకాల మంజూరు కోసం వినతులు వచ్చాయని ఆమె తెలిపారు. వాటిని త్వరలోనే పరిష్కారిస్తామన్నారు. నేటితో గ్రామ రెవెన్యూ సదస్సులు ముగిసాయని తహాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు సోమల సుధాకర్‌రెడ్డి, మండల సర్వేయర్ అనూషరాణి, విఆర్వోలు బాబుమియా, వేణుగోపాల్, రామసుబ్బయ్య, ఆశోక్, గ్రామ సర్వేర్లు పాల్గొన్నారు.



## పసుపల పాతపాడు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం

- ఏవో సుబ్బారెడ్డి

**బనగానపల్లెరూరల్, జనవరి7, ప్రభాతవార్త:**



బనగానపల్లె మండల పరిధిలోని పసుపల, పాతపాడు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లోని పంట పొలాలను సందర్శించడం జరిగిందన్నారు. ఇందులో ముఖ్యంగా కందిపంట వేసిన రైతుల నుంచి ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందని ఆయన తెలిపారు. కావునా కంది పంట వేసిన రైతులు ఆయా రైతు సేవా కేంద్రాలు నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. అలాగే కనీస మద్దతు ధర రూ.7550లకు అమ్ముకోవాలని సూచించారు. అలాగే మొక్కజొన్న పంట రబీలో వేసిన రైతులు తీసుకోవాల్సిన రసాయనిక ఎరువుల యాజమాన్యం మరియు పురుగుల మందుల యాజమాన్యం గురించి రైతు సోదరులకు అవగాహన కల్పించారు. తద్వారా తక్కువ పెట్టుబడి అధిక దిగుబడి సాధించడానికి గల సలహాలు, సూచనలు రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ మరియు అనుబంధాల శాఖ అధికారులు, గ్రామ వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## 10వ తరగతి మెటీరియల్ అందజేత



**మద్దికెర, జనవరి 7, ప్రభాతవార్త**

మండల పరిధిలోని పెరవలి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదో తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ ప్రచురిత ఎస్ఎస్‌సి స్టడీ మెటీరియల్‌ను ప్రముఖ దాత పారా రవికుమార్ ఆర్థిక సహాయంతో 86మంది విద్యార్థులకు ఉచితంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ పిల్లలు పుస్తకాలను సద్వినియోగం చేసుకుని తల్లిదండ్రులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి రంగస్వామి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమా, యుటిఎఫ్ నాయకులు ఎంజి నాగరాజ్, విశ్వనాథ్, అరుణ్‌కుమార్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం




**పత్తికొండ, జనవరి 7, ప్రభాతవార్త**

రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఏపి రైతుసంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి రామచంద్రయ్య, ఏపి కౌలుదారు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంబులయ్య, ఏపి రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథంలు విమర్శించారు. మంగళవారం ఏపి రైతుసంఘం, ఏపి కౌలుదారు రైతుసంఘం జిల్లా సమితి సమావేశం పంపన్నగౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మోడీ పాలనలో వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. డాక్టర్ స్వామినాథన్ కమీషన్ సిఫారసులను అమలు చేయాలన్నారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టం తీసుకురావాలన్నారు. రైతుల ఆత్మహత్యలు నివారించాలన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాజకీయాలకు అతీతంగా ఉద్యమాలు చేపడదామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉమ్మడి కర్నూలు జిల్లా సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి భీమలింగప్ప, ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మయ్య, ఏపిరైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజాసాహెబ్, గోపాల్, లక్ష్మిరెడ్డి, నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు ఉమాపతి, సురేంద్రకుమార్, నాయకులు కారన్న, రామాంజనేయులు, వెంకటరామిరెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాండవగల్లులో ఉపాధి పనుల్లో రాజకీయ జోక్యం నివారించాలి



**ఆదోని, జనవరి 7, ప్రభాతవార్త :** పాండవగల్లులో ఉపాధి పనుల్లో రాజకీయ జోక్యం నివారించాలని సిఐటియు మండల అధ్యక్షులు రామాంజనేయులు, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ఉచ్చీరప్ప, కెవిపిఎస్ మండల కార్యదర్శి తిక్కప్ప, సిఐటియు నాయకులు పాండురంగ, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు గోవిందు, కృష్ణ, హుసేనిలు అన్నారు. మంగళవారం ఎంపిడిఓ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని పాండవగల్లు గ్రామంలో సుమారు 300మందికిపైగా కూలీలకు ఉపాధి పనులు ప్రతిరోజు ఫీల్డ్ అసిస్టెంట్ ఈరమ్మ ఆద్వర్యంలో కల్పిస్తున్నారని కానీ కొంతమంది ఉద్దేశపూర్వకంగానే మాకు ప్రత్యేకంగా మస్టర్ కావాలని రాజకీయంగా ఎంపిడిఓ మీద ఒత్తిడి తీసుకొచ్చి 120మంది పనిచేస్తున్న వర్క్ ఐడినెంబర్ కేటాయించడం వల్ల నేడు పనిలేకుండా పోయిందన్నారు. మేము గత వారంలో చేసిన వర్క్ ఐడిని వేరేవాళ్లకు ఎలా కేటాయిస్తారని మేము గతంలో చేసిన పని మాకే కేటాయించాలని, రాజకీయ నాయకుల జోక్యం నివారించాలన్నారు. ఈ సందర్బంగా ఇంచార్జ్ ఏపిఓ సూర్యప్రకాష్ జోక్యం చేసుకుని ఆ వర్క్ఐడిలో ఎవరికి పని కల్పించమని, వచ్చే వారంలో అందరికి పనులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కూలీలు మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ ఈరమ్మ ఆద్వర్యంలో అందరికి పనులు కల్పించాలని లేకపోతే ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఆశావర్కర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలి



**ఆదోనిలీగల్, జనవరి07, ప్రభాతవార్త :** ఆశావర్కర్లు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలని వైద్యాధికారిణి సయ్యద్ షహనాజ్‌బేగం అన్నారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని హవన్నపేటలో ఆశాడే మీటింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతినెలా జరిగే మీటింగ్‌లో భాగంగా పరిశుభ్రత, పారిశుద్ధ్యం, సురక్షితమైన తాగునీటిపై దృష్టి సారించాలన్నారు. హైరిస్క్ ప్రెగ్నెన్సీ గురించి, సేఫ్ డెలివరీ గురించి, టీబీ మరియు లెప్రసీ అబ్సల్ట్స్ గురించి తెలియజేశారు. చిన్నపిల్లల వ్యాధి నిరోధక గురించి వివరించారు. ఈ సమావేశంలో ఎంపీహెచ్ఈఓ శ్రీధర్, హెల్త్ సూపర్‌వైజర్‌లు బాబురాజు, జ్ఞానేశ్వరిదేవి, దొరతి, ఏఎన్ఎంలు, సిస్టర్స్, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు



**బనగానపల్లె, జనవరి7, ప్రభాతవార్త:** మన సంస్కృతి, సాంప్రదాయల వైశిష్ట్యాన్ని విద్యార్థులకు తెలియజేప్పేలా బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.లలిత తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లలిత మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో భాగంగా సోమవారం నుంచి శుక్రవారం వరకు కళాశాల విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడానికి మెహిందీ, సాంప్రదాయ వంటలు, సాంప్రదాయ వస్త్రాలంకరణ, ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను కళాశాలలో నిర్వహిస్తున్నట్లు విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బడేసాహెబ్, వసుంధర, మహమ్మద్ గౌస్, నీతమ్మ, రామకృష్ణ, రామన్న, చంద్రకళ, రుషేశ్వరుడు మరియు విద్యార్థినిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్ల రస్తా సమస్యను పరిష్కరించిన డీఎస్పీ వెంకట్రామయ్య పత్తిపాడు ఎమ్మెల్యే

**ఆలూరు రూరల్, జనవరి7, ప్రభాతవార్త:** ఆలూరు పట్టణంలోని స్టేట్ బ్యాంక్ పక్కన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సందులో ఉన్న రస్తా సమస్యను పత్తికొండ డీఎస్పీ వెంకట్రామయ్య, ఆలూరువాసి, పత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ఎట్టకేలకు పరిష్కరించారు. మంగళవారం స్థానిక ఉరుకుంద ఈరన్నకొట్టాల కాలనీలో ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, పత్తికొండ డీఎస్పీ వెంకట్రామయ్యలు, పోలీసు సిబ్బందితో కలిసి పర్యటించి ఆ కాలనీవాసులతో చర్చించారు. గతంలో పట్టణంలోని ఉరుకుంద ఈరన్నకొట్టాల కాలనీకి వెళ్లేందుకు, బిలేహాల్ గ్రామానికి అలాగే పొలాలకు వెళ్లేందుకు మేం చిన్నప్పుడు రస్తాలో వెళ్లేవారమని గతంలో ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు లేకపోవడంతో మేం ఎద్దులబండితో, ట్రాక్టర్లల్లో వెళ్లేవారమని అలాగే బిలేహాల్, విరుపాపురం, హోళగుందకు కూడా ఇదే రస్తాలో వెళ్లేవారమని బూర్ల రామాంజనేయులు మరియు కాలనీవాసులు డీఎస్పీ వెంకట్రామయ్యకు తెలిపారు. దీని పై సమగ్రంగా విచారించి రస్తా ఉందో లేదోనని తెలుసుకుని ఉన్నతాధికారులకు తెలియజేస్తామని డీఎస్పీ తెలిపారు. అలాగే ఆ కాలనీ ప్రజలు వెళ్లే విధంగా అడ్డుగా కట్టిన గోడను కూల్చివేయించి కొలతలు వేయించాలని డీఎస్పీని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు కోరారు. అయితే గత పదేళ్లుగా పలువురు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఎవరు పట్టించుకోకపోవడంతో సమస్య యథావిధంగా ఉండేదని కాలనీవాసులు పేర్కొన్నారు. అలాగే ఈ సమస్య పై పలుమార్లు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినా ఫలితంలేకుండాపోయిందని ఎట్టకేలకు డీఎస్పీ వెంకట్రామయ్య, పత్తి పాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు చొరవతో మా సమస్య త్వరలోనే పరిష్కారమవుతుందన్న ఆశాభావాన్ని కాలనీవాసులు వ్యక్తం చేస్తున్నారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపిన డీఎస్పీ వెంకట్రామయ్య, పత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలూరు ఎస్ఐ దిలీప్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకాలు అందచేయాలి



**మద్దికెర, జనవరి 7, ప్రభాతవార్త:** వ్యాధి నిరోధక టీకాలు అందచేయాలని వైద్యాధికారులు శ్రీలక్ష్మి, రాగినిలు అన్నారు. మంగళవారం మద్దికెర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు ఆశాడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్లలోపు చిన్నారులందరికి పూర్తిగా వ్యాధి నిరోధక టీకాలు అందచేయాలని తద్వారా మాతా, శిశు మరణాలను నివారించాలన్నారు. ప్రతి ఇంటిని సందర్శించి గర్భిణిస్త్రీలను గుర్తించి ముందుగానే రిజిస్ట్రేషన్ చేయాలని, ఆశా కార్యకర్త సేవలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని తెలియజేశారు. అలాగే జనవరి 20నుంచి ఫిబ్రవరి 2వరకు జరిగే కుష్టువ్యాధిగ్రస్తులను ఇంటింటికి వెళ్లి గుర్తించాలని కుష్టువ్యాధి లక్షనాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లెప్రసీ అధికారి మర్యాదాస్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్‌బాబు, హెల్త్ ఎడు య్కేటర్ అక్బర్ భాషా, ఆరోగ్య పరిరక్షకులు కృష్ణమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదాసి కురువలని ప్రచారం చేసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి



**పత్తికొండ, జనవరి 7, ప్రభాతవార్త :** షెడ్యూల్డ్ కులాల పేరుతో మాదాసి కురువలని ప్రచారం చేసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వీనర్ రాంకొండ ఎస్ వెంకటేశ్వర్లు మాదిగ, జిల్లా అధ్యక్షుడు బురుజుల పులికొండ మాదిగ, జిల్లా నాయకులు బొంతల నరసింహులు మాదిగ, చందోలి ముత్యాల ఈశ్వరయ్య మాదిగ, హోసూరు కాళ్ల రంగస్వామి మాదిగ, రాంకొండ రామ్‌లక్ష్మణ్ మాదిగలు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య ఆదేశాల మేరకు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వెనుకబడిన తరగతులు బిసి కులాలలోని అత్యంత సంపన్న వర్గానికి చెంది అధిక భూములు సంపద కలిగి ఉన్నటువంటి బిసి-బి కురుబలు గ్రామాలలో ఎక్కడ కూడా అంటరానితనం అస్పృశ్యత లేని వారన్నారు. మాదాసి-మాదారి కురువల పేరును సృష్టించుకుని ఎస్‌సిలు అని ప్రచారం చేసుకుంటున్న వారిపై సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## చెత్త సంపద కేంద్రాలను వాడుకలోకి తేవాలి..

:- పత్తికొండ డిఎల్‌పిఓ వీరభద్రప్ప



**తుగ్గలి, జనవరి 7, ప్రభాతవార్త:** చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను పూర్తిగా వాడుకలోకి తేవాలని పత్తికొండ డిఎల్‌పిఓ వీరభద్రప్ప ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రమైన తుగ్గలిలోని ఎంపిడిఓ కార్యాలయం నందు ఈఓఆర్‌డి శ్రీహరితో కలిసి పంచాయతీ సెక్రటరీలు, సర్పంచ్‌లకు సమీక్ష సమావేశం నిర్వహించారు. జొన్నగిరి, రాతన, పగడిరాయి, సూర్యతాండ, వైజి తాండ గ్రామ పంచాయతీలలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రముల (ఎస్‌డబ్ల్యుపిసి) నిర్మాణాలను వెంటనే చేపట్టాలని సూచించారు. మండలంలో 23చెత్త నుండి సంపద కేంద్రాలు మంజూరు కావడం జరిగిందన్నారు. వాటిలో 18చెత్త నుండి సంపద కేంద్రాలు పూర్తి కావడం జరిగిందని, మరో 5చెత్త నుండి సంపద కేంద్రాలు పూర్తి కాలేదని తెలిపారు. పూర్తికాని కేంద్రాలను కూడా త్వరలో పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు రాజునాయక్, నారాయణస్వామి, దేవేంద్ర, సర్పంచ్‌లు ఓబులేసు, అన్వర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రగతి హైస్కూలులో సంక్రాంతి సంబరాలు



**ఆత్మకూరు, జనవరి07, ప్రభాతవార్త:** ఆంధ్రులు సంక్రాంతి పండుగను ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారని ప్రగతి హైస్కూలు కరస్పాండెంట్ రాఘవకృష్ణ, శకుంతల అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రగతి హైస్కూలు నందు ముందస్తుగా సంక్రాంతి ముగ్గులు నిర్వహించడం జరిగింది. ముగ్గుల పోటీలో గెలుపోందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్రాంతి పండుగను మూడు రోజుల పాటు ఎంతో ఆనందంగా జరుపుకోవాలని మొదటి రోజు బోగి, రెండోవ రోజు పిండి వంటలు చేసుకుంటారని తెలిపారు. పిల్లలు ఎన్నో ఆచార వ్యవహారాలను ఇలా పండుగల ద్వారా తెలుసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామారావు, సంజీవయ్య, మురళికృష్ణ, శేహన, మేరి నాగమణి, శిరిష, రజిత, అర్చన, శ్యామలమ్మ, సాయి, శ్రీలక్ష్మి, రమణమ్మ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గోన్నారు.

## ఆశావర్కర్లు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలి



**గడివేముల, జనవరి07, ప్రభాతవార్త;** ఆశావర్కర్లు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్, డాక్టర్ జగదీశ్ చంద్రారెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆశాడే కార్యక్రమం ఏర్పాటు చేసి ఆరోగ్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు ఎంఎల్‌హెచ్‌పీ, ఎన్‌సీడీసీడీ 3.0 సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ప్రతి గురువారం, శనివారం పాఠశాలల్లో విద్యార్థుల వద్దకు వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే ఈనెల 20వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వలంటీర్లు ఇంటింటికి వెళ్లి సర్వే చేయకాలన్నారు. చర్మంపై స్పర్శ లేని మచ్చలు తదితర సమస్యలు ఉన్న వారిని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కిరణ్‌కుమార్, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది సర్వేశ్వరమ్మ, ఎంపీహెచ్‌ఈఓ మహేశ్వరరెడ్డి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

:- డిఎస్‌డిఓ భూపతిరావు



**ఆలూరు, జనవరి 7, ప్రభాతవార్త:** విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని డిఎస్‌డిఓ భూపతిరావు అన్నారు. జాతీయ స్థాయి సెపక్ తక్రా కోచింగ్ క్యాంపు ఆలూరులో పదిరోజులు జరుగనున్న నేపథ్యంలో మంగళవారం డిఎస్‌డిఓ భూపతిరావు హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములను సమానంగా తీసుకున్నప్పుడే క్రీడల్లో రాణించగలుగుతామన్నారు. ప్రతి క్రీడాకారుడు బాగా ఆడి రాష్ట్రానికి మంచి గుర్తింపు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు కవిరాజ్, సులోచన, చినబాబులు పాల్గొన్నారు.

## బిజెపి సాదాపురం మండల అధ్యక్షులుగా వాల్మీకి ఉషారాజు ఎన్నిక

**ఆదోని, జనవరి 7, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ టౌన్ నార్త్ మండల అధ్యక్షునిగా బోయ మహదేవ్, ఆదోని టౌన్ సెంట్రల్ మండల అధ్యక్షునిగా తోవి నాగార్జున, ఆదోని రూరల్ పెద్దతుంబళం మండల అధ్యక్షునిగా కురువ వేణుగోపాల్, ఆదోని రూరల్ సాదాపురం మండల అధ్యక్షునిగా బోయ ఉషారాజ్‌లు బిజెపి ఎన్నికల సహాయాధికారి దేశాయి చంద్రన్న మంగళవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. బిజెపి పార్టీ సంస్థాగత పటిష్టత కొరకు ప్రతి 50బూతులను ఒక మండలంలగా కేంద్ర నాయకత్వం ప్రకటించడంతో ఆదోని అసెంబ్లీలో పార్టీ పని సౌలభ్యం కొరకు 5మండలాలుగా విభజించినట్లు తెలిపారు. ఆదోని టౌన్ సౌత్ మండల అధ్యక్షునిగా నియామకం పూర్తి కాలేదని తెలిపారు.

## బదిలీపై వెళ్లిన ఫార్మాసిస్టు భాషావలికి సన్మానం



**దేవనకొండ, జనవరి 7, ప్రభాతవార్త:** దేవనకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత మూడు సంవత్సరాలుగా ఫార్మాసిస్టుగా పనిచేసి ఎమ్మిగనూరుకు బదిలీపై వెళ్లిన భాషావలిని మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిహెచ్‌సి వైద్య సిబ్బంది మరియు ఆశాలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయభాస్కర్ మాట్లాడుతూ ఫార్మాసిస్టు భాషా అందరికి అందుబాటులో ఉండి రోగులకు మందులను సక్రమంగా సరఫరా చేయడంతో పాటు విధి నిర్వహణలో అలసత్వం వహించకుండ విధులు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ సాయిబాబా, మెడికల్ ఆఫీసర్లు కళ్యాణ్, వెంకటేశ్వర మరియు పిహెచ్‌సి సిబ్బంది భాగ్యలక్ష్మి, జయలక్ష్మి, రంగస్వామి, హనుమంతమ్మ, శ్రీధర్‌లు పాల్గొన్నారు.

## సస్యరక్షణ పద్ధతులు పాటిసే అధిక దిగుబడులు

**కొత్తపల్లి, జనవరి 7, ప్రభాతవార్త:** రైతులు పండిస్తున్న పంటలకు సరైన సస్యరక్షణ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చునని ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బి.ఆంజినేయ రైతులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రం కొత్తపల్లిలో ఏఓ మహేష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు పంట వేసిన ప్రతి రైతు స్థానిక రైతు సేవా కేంద్రం నందు పంట నమోదు చేయించుకొని ఈకేవైసి చేయించుకోవాలన్నారు. మినుము, కంది పంటలో తెగులు చాజమాన్య పద్దతులు పాటిస్తే అధిక దిగగుబడులు వస్తాయన్నారు. సోసైటి బ్యాంక్ నందు ఖాతా కలిగిన రైతులందరూ ఆయా గ్రామాల రైతు సేవా కేంద్రంలో కందులు కొనుగోలు కొరకు ముందస్తూగా నమోదు చేయించాలన్నారు. ఖరీప్ పంటలో కంది పంట వేసిన రైతులు సంభంధిత రైతు కేంద్రం కందులు కొనుగోలు కొరకు ముందస్తూగా నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి నాగశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## బందార్లపల్లెలో 104 వైద్యసేవలు

**కొలిమిగుండ్ల, జనవరి7, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని బందార్లపల్లె గ్రామంలో మంగళవారం ఉచిత వైద్యసేవలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. డాక్టర్ నాగార్జున 104 ఉచిత వైద్యశిబిరంలో పాల్గొన్నారు. గ్రామ సచివాలయంలో నిర్వహించిన వైద్య శిబిరంలో బీపీ, షుగర్, శ్వాసకోశ, ఉదరకోశ, చర్మ వ్యాధులు, ఊపిరితిత్తులు, గుండె సమస్యలుతోపాటు జ్వరం, దగ్గు, జలుబు, కీళ్లనొప్పులు వంటి సాధారణ జబ్బులతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో జోత్స్న, ఆశా వర్కర్ శివలక్ష్మి, వీఆర్వో రవితేజా, పంచాయతీ కార్యదర్శి పుల్లయ్య, డిజిటల్ అసిస్టెంట్ రవికుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకట మధు, ఇంజనీర్ అసిస్టెంట్ గణేష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎపిటిఎఫ్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆత్మకూరు, జనవరి07, ప్రభాతవార్త:** 2025 నూతన సంవత్సర ఆంధ్రప్రదేశ్ టీచర్స్ పెడరేషన్ డైరీ, కాలమానిని ఆత్మకూరు మండల అభివృద్ధి అధికారులు బాలాజినాయక్, సురేష్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ఉపాధ్యాయులందరికి మంచి జరగాలని, ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతి కోసం పాటుపడాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ పేడరేషన్ ఉపాధ్యాయుల సంక్షేమం, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కొరకు నిరంతరం పోరాడుతున్నారని తెలిపారు. అనంతరం ఎపిటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు శంకర్, జిల్లా సహాధ్యక్షులు ఉమ్మర్ మాట్లాడుతూ సమాజ శ్రేయోస్సు విద్యా ప్రగతి ఉపాధ్యాయ సంక్షేమం కోసం ఎల్లప్పుడు శ్రమిస్తుందని తెలిపారు. ఈనెల 11వ తేదిన శనివారం నంద్యాలలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఆడిటోరియంలో జరుగు కామ్రేడ్ బాలకృష్ణమ్మ 12వ వర్ధంతి సంస్మరణ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు అబ్దుల్ వహిద్, కృష్ణుడు, జిల్లా నాయకులు విధుభూషణ్, బాస్కర్, ఎంఈఓ ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వండి

**వెలుగోడు, జనవరి 7, ప్రభాతవార్త:** కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వాలని మండల వ్యవసాయశాఖ అధికారి పవన్‌కుమార్, నంద్యాల జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రవీంద్ర తెలిపారు. మంగళవారం స్తానిక ఏపిజీబి, కెనరా బ్యాంక్, కేడిసిసి బ్యాంక్ మేనేజర్లతో సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ఇప్పటి వరకు పంట రుణం పొందని కౌలు రైతులు వెంటనే సేవింగ్స్ ఖాతా ఉన్న సంభంధిత బ్యాంక్ నందు దరఖాస్తులు అందించి తద్వారా పంట రుణాలు పొందాలని రైతులకు తెలిపారు. ఈ నెల 8,9, వ తేదీలలో అన్ని గ్రామాలలో కౌలు పంట రుణాల కోసం సదస్సు నిర్వహిస్తున్నామని కావున రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని పంట రుణాలు పొందాలని వారు తెలిపారు. కౌలు రైతులు తమ ఆధార్, సీసీఆర్సీ, కౌలు గుర్తింపు కార్డు తీసుకొని సదస్సులో పాల్గొన్న బ్యాంక్ కరస్పాండెంట్ కు అందజేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్యంతో గ్రామసేవకుడు మృతి

:-బాధిత కుటుంబానికి రూ.25,000 ఆర్థిక సహాయం



**సి ంగరాజనహళ్ళి(మంత్రాలయం), జనవరి 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సింగరాజనహళ్ళి గ్రామానికి చెందిన గ్రామసేవకుడు బోయ తలారిబజారప్ప(80) మంగళవారం అనారోగ్యంతో మృతిచెందాడు. గతకొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యంకొరకు వివిధ ఆసుపత్రులలో వైద్యం చేయించారు. అయితే కోలుకోలేక అనారోగ్యంతో మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. సమాచారం తెలుసుకున్న రెవిన్యూ అధికారులు మండల తహశిల్దార్ సల్కాపురం రవి ఆదేశాల మేరకు ఆర్ఐ ఆదాము ఆధ్వర్యంలో గ్రామసేవకుని కుటుంబాన్ని పరామర్శించారు. మృతిదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గ్రామసేవకుని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అంత్యక్రియలనిమిత్తం గ్రామసేవకుని కుటుంబ సభ్యులకు రూ.25.000 ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గోపాల్‌రెడ్డి, విఆర్ఓ నరసప్ప, గ్రామసేవకులు ఈరన్న, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి ఉత్సవాలు జరుపుకుందాం



**కర్నూలు హాస్పిటల్, జనవరి 7, ప్రభాతవార్తః** వాల్మీకి మహర్షి గుహల నందు వాల్మీకి మహర్షి ఉత్సవాలు జరుపుకుందాం అభివృద్ధి పరుద్దామని తెలుగుదేశం పార్టీ బీసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, జాతీయ బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వర్‌రావు యాదవ్ అన్నారు. మంగళవారం యువజన సాంస్కృతిక సినిమా ఫోటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, ఏపీ టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీని వై నాగేశ్వర్‌రావు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి వాల్మీకి ఉత్సవాలను జరుపుకుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా ప్యాపిలి మండలంలో ఉన్న బోయవాండ్ల పల్లి గ్రామ శివారులో సహజ సిద్దంగా ఏర్పాటు కాబడ్డ వాల్మీకి గుహల నందు వాల్మీకి మహర్షి ఉత్సవాలు నిర్వహించి వాటి యొక్క ప్రాముఖ్యతను దేశ నలుమూలలకు వ్యాపి ంపచేయాలని కోరుతున్నామన్నారు. ముఖ్యంగా పర్యాటకులు చుట్టుపక్కల ఉన్న పైరు పొలాలు, కొండల అందాలు పొగమంచు అందాలను వీక్షించడానికి ఆశ్వదించడానికి సరైన విశ్రాంతి గదులు పర్యాటకులకు ఏర్పాటు చేయాలని కోరారు.

## సాదాసీదగా సర్వసభ్య సమావేశం



**రుద్రవరం, జనవరి 7, ప్రభాతవార్తః** మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావే శభవనంలో మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశం సాదాసీదగా జరిగింది. ఎంపీపీ మబ్బు బాలస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశానికి అయా శాఖలకు చెందిన పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు గైర్హాజరాయ్యరు. ఎంపీడిఓ భాగ్యలక్ష్మీ సమావేశాన్ని ప్రారంభించిన అనంతరం అయా శాఖలకు చెందిన పలువురు అధికారులు వారి వారి ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. అనంతరం ఎంపీడిఓ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్యం, త్రాగునీటిపై మధ్యాహ్నభోజనంపై అధికారులు ప్రజలకు విద్యార్థులకు, ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక దృష్టిసారించాలని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో ఏవో సుబ్రమణ్యం, పిఆర్ ఏఈ కమాల్ సాహేబ్, సీనియర్ అసిస్టెంట్ షఫ్రక్ బాబు, పంచాయితీ కార్యదర్శులు అయా శాఖలకు చెందిన అధికారులు టిడిపి నాయకులు బండారు బాలరాజుయాదవ్, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీచేసిన ఎంఈఓ



**రుద్రవరం, జనవరి 7, ప్రభాతవార్తః** మండల పరిధిలోని ఆలమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఎంఈఓ కోటయ్య అకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోనే పరిసరాలను పలురికార్డులను పదవతరగతి విద్యార్థుల స్టడి అవర్స్‌ను పరిశీలించామన్నారు. పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని ఆయన తెలిపారు. ఈసంవత ్సరం పదవతరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేవిధంగా పాఠశాలలో ్లని ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. ఈయన వెంట పాఠశాల ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

## శనగ పంటలో క్రిమికీటకాల నివారణకు రసాయన ఎరువులు పిచికారి చేయండి



**కోవెలకుంట్ల, జనవరి 7, ప్రభాతవార్త:** రబీలో రైతులు సాగు చేసిన శనగ పంటను పురుగు నుండి కాపాడుకోవడానిక చేస్తున్న క్రిమిసంహారిక మందులో రసాయ ఎరువులను కలిపి పిచికారి చేసి పంటను కాపాడుకోవాలని ఏఓ నిరంజన్ చెప్పారు. మంగళవారము పొలం పిలుస్తుంది కార్యక్రమంలేఓ బాగంగా మండల పరిదిలోని గుల్లదుర్తి గ్రామంలో శనగ పంట పొలాలల్లో ఏఓ రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు.

## గుద్దేటి వారి జ్ఞాపకార్థం వారసులు సిద్దేశ్వర స్వామి దేవాలయానికి రూ 6.5లక్షలు విరాళం



**కోవెలకుంట్ల, జనవరి 7, ప్రభాతవార్త:** కోవెలకుంట్ల పట్టణంలోని వెలసిన సిద్దేశ్వర స్వామి దేవాయల రాజగోపురము నిర్మాణము కోసం గుద్దేటి వెంకటరామిరెడ్డి వారసులు రూ 675000 వేలు విరాళాన్ని అందించినట్లు గడ్డం రామకృష్ణారెడ్డి తెలిపారు. దేవాలయ రాజగోపురము నిర్మాణము కొరకు ముందుకు వారసులము ఇవ్వాలని గుద్దేటి కృష్ణారెడ్డి (అలయదర్మకర్త) కీశె గుద్దేటి నరసింహా రెడ్డిరామలింగమ్మ, కోడలు లక్ష్మిప్రసన్న కిశె గడ్డంఅంకిరెడ్డి కుమారుడు గడ్డం రామకృష్ణారెడ్డి వారి కుటుంబ సభ్యులు కీశె ముక్కమల్ల శివారెడ్డి జయమ్మ కుమారుడు ముక్కమల్ల పెద్దిరెడ్డి అందరూకలిసి అలయ కమిటికి ఈ విరాళంను అందించారని గడ్డం రామకృష్ణారెడ్డి చెప్పారు ఈకార్యక్రమంలో గువ్వల రామకృష్ణారెడ్డి గుద్దేటివెంకటసుబ్బారెడ్డి శివశంఖరరెడ్డి కె.రామకృష్ణ, జి.అమరనాదరెడ్డి వాసగిరి అమర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామాలయ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరగాలి

-ఉడిపి పెజావర్ పీఠాధిపతి విశ్వ ప్రసన్న తీర్థులు



**కర్నూలు విద్య, జనవరి 7, ప్రభాతవార్తః** వన్‌టౌన్ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అతిపూరాతన ఆలయం శ్రీరామాలయం, పేటలో వెలసిన శ్రీసీతారామచంద్ర స్వాముల వారి శతాబ్ది బ్రహోత ్సవాలు ఈసంవత ్సరం జరుగుతున్న సందర ్భంగా శ్రీపెజావర్ మఠాధిశులు, ప్రముఖ శ్రీరామ క్షేత్రమైన అయోధ్యలో శ్రీబాలరాముని ప్రతిష్ట కార్యక్రమంలో ప్రధాన పాత్ర వహించిన పరమపూజ్య శ్రీ 1008 శ్రీవిశ్వ ప్రసన్న తీర్థ శ్రీపాదువారి స్వహస్థాల మీదుగా 20 అడుగుల సుందర శ్రీరామ విగ్రహం నిరా ్మణానికి పూజకార్యక్రమం నిర్వహించబడింది. ఈసందర ్భంగా శ్రీవిశ్వప్రసన్న తీర్థ శ్రీపాదులు మాట్లాడుతూ అతిపురాతనమైన ఈ ఆలయంలో మొదట అర్చకత్వం వహించిన తర్కవిద్వాన్ మాళిగ రామూర్తి ఆచార్యుల వారికి తమ గురుపాదులైన శ్రీ1008 శ్రీవిశ్వేశతీర్థ శ్రీపాదులవారికి ప్రత్యేకమైన అనుబంధం ఉందని తాము కూడ ఈ సాంప్రదాయాన్ని, అనుబంధాన్ని కొనసాగిస్తు ఈ ఆలయం అభివృద్ధి పనులు తాము నిత్యం పూజించే పాండురంగ విఠలుని అనంత ఆశీస్సులతో రాబోయే శతాబ్ది బ్రహ్మోత్సవాలు దిగ్విజయంగా జరగాలని ప్రార్థించి ప్రత్యేక ఆశీస్సులు తెలియజేస్తున్నామని తెలిపారు.

# ఇస్తేమా ప్రార్థనలో.. పటిష్టమైన పోలీసు భద్రత..!

- అన్ని సామాజిక వర్గాల ప్రజలు పోలీసులకు సహకరించండి
- మూడు రోజుల పాటు జరిగే ఇస్తేమా ప్రార్థనలో సీసీ నిఘా
- ట్రాఫిక్ జామ్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తాం
- ప్రభాతవార్తతో.. ప్రత్యేకించి మాట్లాడిన డిఎస్పీ రామాంజి నాయక్





**ఆత్మకూరు,జనవరి07,ప్రభాతవార్త:** పవిత్రమైన ప్రార్థన సమయంలో అన్ని సామాజికవర్గాల ప్రజలు పోలీసులకు సహకరించే విదంగా ముందుండాలని ఆత్మకూరు పోలీసు సబ్ డివిజనల్ అదికారి రామాంజి నాయక్ తెలిపారు. మంగళవారం ప్రభాతవార్తతో ప్రత్యేకించి మాట్లాడారు ఆత్మకూరు పట్టణంలో జరిగే ఊమూమి తబ్లిగే ఇస్తేమా ప్రార్థనలపై ట్రాపిక్ నియంత్రణపై పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా అన్ని కులమతలకు అతితంగా ప్రార్థనాలు నిర్వహించుకునే విదంగా పోలీసు సేవలు విస్తృతంగా నియమించాని అన్నారు. జిలా వ్యాప్తంగా దాదాపుగా 500ల మందికి పైగా పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. అడిషినల్ ఏఎస్పీ 1, డిఎస్పీ 4, సిఐలు 20, ఎస్ఐలు 40, ఆల్ పోలీసు సిబ్బంది 500లమందికి పైగా విధులకు హాజరవుతున్నారన్నారు. ట్రాపిక్ నియంత్రణ చేసేందుకు ప్రత్యేక భద్రత నియమించామని వివరించారు. విద్యుత్‌శాఖ ప్రధాన సబ్ స్టేషన్ నుంచి దాదాపుగా 10 చోట్ల పార్కింగ్ ఏర్పాట్లు చేసేందుకు అన్ని పెట్టామని వివరించారు. ఇందులో పి 1, పి2, పి3 విభాగాలుగా చేసి పార్కింగ్ ఏర్పాట్లు చేశామని అన్నారు. కరెంట్ ఆపిసు పక్కన 1, గీతాభవన్ ఎదురుగా, షాధిఖాన, లక్ష్మిప్రసన్న రైస్‌మిల్, నదిమొల్లా పెట్రోలు బంకు, మైనార్టీ కాలనీ, ఆటో నగర్ ప్రాంతాలలో రోడ్డుకు ఒకవైపు మాత్రమే పార్కింగ్ స్థలం నియమించడం జరిగిందన్నారు. 91 సీసీ కెమెరాలు, విఐపి గ్యాలరీలు, కంట్రోలు రూమ్, నంద్యాల నుంచి వచ్చే వాహనదారులకు ఇలాంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ నియంత్రణపై చర్యలు తీసుకున్నామన్నారు.

కర్నూలు నుంచి భారీ వాహనాలను గిద్దలూరు నంద్యాల మీదుగా మళ్లీంపు... శ్రీశైలం పుణ్యక్షేత్రం వెళ్లే ఆర్‌టిసి బస్సులు, విజయవాడ, గూంటూరు వెళ్లే బస్సులకు ఎలాంటి ట్రాపిక్ ఇబ్బందులు లేకుండా పోలీసు సిబ్బంది అన్ని చర్యలు చేపట్టిందని ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ తెలిపారు. పెద్ద పెద్ద లారీలు, ట్రక్కులు కర్నూలు - నంద్యాల చెక్‌పోస్టు నుంచి గిద్దలూరు ఘాట్‌లో వెళ్లే విదంగా ఆత్మకూరు పోలీసులు సిబ్బంది అక్కడా ఉన్నారని వివరించారు. ట్రాఫిక్ అధికంగా అవుతే నందికొట్కూరు టౌన్ నుంచి గడివేముల మీదుగా నంద్యాలకు వెళ్లే విదంగా దారి మళ్లీంపు చేసే విదంగా పోలీసులను నియమించామన్నారు. దోర్నాలనుంచి ఆత్మకూరు కు వచ్చే భారీ వాహనాలను మళ్లీంచేందుకు మొత్తం 3 ప్రాంతాలలో పోలీసు సిబ్బందిని నియమించామన్నారు. నందాల్య నుంచి వాహనాలను ఊర్దు స్కూలు సమీపంలోని ఎన్‌హెచ్ 340సి హైవే వైపు వాహనాల రాకపోకలు మళ్లీంచామ న్నారు. ట్రాఫిక్‌పై ప్రత్యేక పర్యవేక్షణ చేశామన్నారు.

**ఇస్తేమా ప్రార్థనలలో పోలీసుల సేవలు విస్తృతం...** ఇస్తేమా ప్రార్థన జరిగే ప్రదేశం చుట్టుపక్కల ప్రాంతాలలో పోలీసుల సేవలు విస్తృతంగా కొనసాగిస్తున్నారు. ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు ఒక బ్యాచ్, మధ్యాహ్నం 1గంటల నుంచి రాత్రి 7గంటల వరకు రెండో బ్యాచ్, రాత్రి 7గంటల నుంచి ఉదయం 8గంటల వరకు మరో బ్యాచ్ విధులు నిర్వహిస్తురన్నారు. రాత్రి పెట్రోలింగ్ చేసేందుకు 20బ్లూకోర్ట్స్ సిబ్బందిని నియమించామన్నారు. టౌన్‌లో కేవలం 600ల మందితో వాలంటీరులను నియమించి వారి ద్వారా ఎప్పటికప్పుడు విధులు నిర్వహిస్తున్నామన్నారు. పోలీసు సేవలు ఇస్తేమా ప్రార్థనాలు విస్తృంగా కొనసాగించామన్నారు. 24గంటలు ఇస్తేమా ప్రార్థనలో పోలీసులు సేవలు అందించే విదంగా ముందుంటామని ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ ప్రభాతవార్తతో ప్రత్యేకించి మాట్లాడారు.

## మంత్రి ఎన్ఎండి ఫరూక్‌కు క్రిస్మస్ గిఫ్ట్



**నంద్యాల, జనవరి 7, ప్రభాతవార్త ప్రతినిధిః** కల్వరి టెంపుల్ వ్యవస్థాపకులు డాక్టర్ సతీష్‌కుమార్ పంపినటువంటి క్రిస్మస్ గిఫ్ట్‌ను మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌కు కల్వరి టెంపుల్ ప్రతినిధులు పాస్టర్ అశోక్, 33వ ఇంచార్జి జోసఫ్, 28వ వార్డు ఇంచార్జి కృపాకర్, జార్జి, శరత్‌ల అధ్వర్యంలో క్రిస్మస్ గిఫ్ట్‌ను అందించారు.

## నంద్యాల జిల్లా కేంద్రములో ప్రోటోకాల్ వివాదం

**నంద్యాల, జనవరి 7,ప్రభాతవార్తప్రతినిధి** నంద్యాల రూరల్ తహశీలుదారు కార్యాలయాన్ని ప్రారంబించే సమయంలో యంయల్‌సి ఇస్సాకు భాషకు పిలుపు లేక పోవడముతో నంద్యాలో పోటో కాల్ వివాదము చేలరేగింది. మంగళవారము నంద్యాల రూరల్ రెవెన్యు కార్యాలయంను కలెక్టరు జేసితో కలిసి మంత్రి ఫరూక్ ప్రారంబించారు. అయితే ప్రోటో కాల్ ప్రకారము య ంయల్‌సికి పిలుపు లేక పోవడముతో విషయం శ:గనమండలి చైర్మన వరకు గ్రవిలైజ్ కమిటికి పిర్యాదు చేయన్నుట్లు వెల్లడించారు. ఇప్పటికే మండలి చైర్మన్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్సీ ఇసాక్‌బాష చెప్పారు. ప్రోటో కాల వివాదముపై ఎమ్మెల్సీతో రెవెన్యు అదికారులు చర్చించినట్లు తెలుస్తోంది,అయన వద్దకు వెల్లిన రెవెన్యు సిబ్బందిపై ఎమ్మెల్సీ అగ్రహాము వ్యక్తం చేసినట్లు సమాచారము ఇది ఎంత దూరము పోతుందో తెలియదు,

# అక్కడ నర్సులే.. డాక్టర్లు..!

: సమయపాలన పాటించని వైద్యులు
: కల్లూరు పీహెచ్సీలో అంతా నిర్లక్షమే

**కల్లూరు లోని ప్రైమరీ హెల్త్ సెంటర్లో మెడికల్ ఆఫీసర్ సమయపాలన పాటించకుండా ఆలస్యంగా రావడం హాస్పిటల్లో ఉదయం పూట రోగులు ఇబ్బందులు పడడం సర్వసాధారణంగా జరుగుతూ ఉంది. మంగళవారం ఉదయం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శైలేష్ కుమార్ ఆలస్యంగా 10:30 రావడం జరిగింది 10:00కే రావాల్సిన డాక్టరు ఆలస్యంగా రావడం రోగులు చాలా ఇబ్బంది పడడం జరిగింది. ముఖ్యంగా ఇక్కడ ఇద్దరూ స్టాఫ్ నర్సులు ఉండాలి ఒకరు సెలవులో ఉండడం, ఇంకొకరు రాత్రి డ్యూటీ చేయడంతో స్టాఫ్ నర్సులు కూడా అందుబాటులో లేరు.**





**కర్నూల్ అర్బన్ జనవరి 7 ప్రభాతవార్త** ప్రధానంగా ఒక ఎం ఎల్ హెచ్ పి తో (మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్) ఓపీలు చూపించడం, మందులు రాయడం జరిగింది. ఒక మెడికల్ ఆఫీసర్ చూడాల్సిన ఓపిని ఎంఎల్ హెచ్ పి చూడడం ఎంతవరకు సమంజసం ఏదైనా మందులు ఇవ్వడంలో అవకతవకలై ఏదైనా జరిగితే, ఇప్పటికే ప్రభుత్వ ఆస్పిటల్ పైన రోగులకి అసహనం నమ్మకం తక్కువగా ఉన్నాయి. ప్రభుత్వము ప్రజా ఆరోగ్యం కై కోట్లు ఖర్చు పెడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి సిటీలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల వరకు ఎన్నో జాగ్రత్తలు సూచిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చి చూపించుకోమని ప్రకటనలు చేస్తూ ప్రజలకు ధైర్యాన్నిస్తుంది. ఈ క్రమంలో కర్నూలు టౌను కల్లూరు నడిబొడ్డున పిహెచ్సిలో డాక్టర్ ఈ విధంగా ఒక ఎంఎల్‌ఎచ్పి తో (మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్) అవుట్ సోర్సింగ్ ద్వారా వచ్చిన వారు, ఓపి చూపించడం అనేది ఎంతవరకు సమంజసమని, స్టాఫ్ నర్స్ కూడా లేని హాస్పిటల్ లో చూపించుకుంటే మా పేషెంట్లకు ఏదైనా జరిగితే ఎవరు బాధ్యులు అని రోగుల వెంట వచ్చిన వారు విచారం వ్యక్తం చేస్తున్నారు. దాదాపుగా అరగంటలో 26 మంది రోగులు చూపించుకోవడానికి హాస్పిటలకు వచ్చారు డాక్టర్ వచ్చేంత వరకు ఎం.ఎల్.హెచ్.పి చూడటం జరిగింది. ప్రధానంగా ఇక్కడ ప్రసవానికి వచ్చిన వారి పిల్లల జనన ధ్రువీకరణ పత్రాలకు నెలల తరబడి తిప్పడం ఆనవాయితీగా మారింది. నాలుగైదు నెలల కిందట నందికొట్కూరు నుండి కల్లూరు కి వచ్చి ఇక్కడి హాస్పిటల్లో బాల శేషమ్మ అనే మహిళ ఒక పాపకు జన్మనిచ్చింది. ఆమె కూతురు బర్త్ సర్టిఫికెట్ కొరకు నందికొట్కూరు నుంచి పలుమార్లు చెప్పులు అరిగేలా తిరిగి విసిగి పోయింది. ఇంకొక విషయం ఇక్కడ ప్రభుత్వ ఆసుపత్రులలో బర్త్ సర్టిఫికెట్లు ఇవ్వటానికి ఎటువంటి రుసుము కూడా తీసుకోరు. కానీ ఇక్కడ చలానా పేరుతో మూడు వందల రూపాయల నుండి డెలివరీ అయిన తల్లులు నెలల తరబడి ఆలస్యంగా వస్తే డబ్బులు కూడా అంత ఎక్కువ పెంచుతారు అనే మాట కూడా లేకపోలేదు. జనన ధ్రువీకరణ పత్రాలు అప్లికేషన్‌తో పాటు లాస్ట్ బర్త్ సర్టిఫికెట్ ప్రింట్ ఇచ్చే దాకా ప్రభుత్వమే భరిస్తుంది. అయితే ఇక్కడ ప్రింట్ తీయడానికి కూడా కలర్ జిరాక్స్ ఉన్న దాన్ని రిపేరు చేయ లేకపోవడం హాస్యాస్పదం దీనికొరకై తల్లులు బయటికి వెళ్లి ప్రింట్ తీసుకోవాల్సిన దుస్థితి తలెత్తింది. 10.30 కి వచ్చిన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శైలేష్ కుమార్ ని విలేఖరి వివర ణ కోరగా ఆయన పేషెంట్లు ఎక్కువ ఉన్నారని కాబట్టి ఎం ఎల్ హెచ్ పి తో నేను వచ్చే వరకు రోగులను పరీక్షించమని నేనే చెప్పానని తెలిపారు. స్టాఫ్ నర్స్ లు ఒకరు నైట్ డ్యూటీ ఒక సెలవులో ఉన్నందుకు ఎవరు రాలేదని అన్నారు

## వాల్మీకి గుహలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి



**ప్యాపిలి జనవరి7 ప్రభాతవార్త:** ప్యాపిలి మండలంలోని బోయవాండ్లపల్లె గ్రామ సమీపంలో ఉన్న వాల్మీకి గుహలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని టిడిపి బిసి సాధికారిక సమితి రాష్ట్ర కన్వీనర్ నాగేశ్వరరావుయాదవ్ కోరారు. విజయవాడలోని ఏపిటిడిసి కార్యాలయంలో మంగళవారం టూరిజం, సాంస్కృతిక, సినిమా, పోటోగ్రఫి శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఏపి టూరిజం చైర్మన్ నూకసాని బాలాజిలను కలిసి వాల్మీకి గుహలలో వాల్మీకి మహర్షి ఉత్సవాలను నిర్వహించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి మహర్షి ఉత్సవాలను నిర్వహించి వాల్మీకి గుహల ఖ్యాతిని దేశ వ్యాప్తంగా వ్యాపింపచేయాలని కోరారు. పర్యాటకులకు అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని, వాల్మీకి గుహల సందర్శన కోసం వస్తున్న పర్యాటకులకు రెస్టారెంట్, భోజన వసతిని అధికారులు కల్పించలేక పోతున్నారని తెలిపారు. ఇప్పటికైన మంత్రి స్పందించి వాల్మీకి గుహలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరారు.

## మతిస్థిమితం సరిగాలేని వ్యక్తికి.. పింఛన్ అందజేసిన బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లెరూరల్, జనవరి7, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని చెరువుపల్లె గ్రామానికి చెందిన చాకలి పుల్లమ్మ కుమారుడు చాకలి సుబ్బరాయుడు రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి తమ సొంత నిధులు రూ.3వేలు పింఛన్‌ను చాకలి పుల్లమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నిక ప్రచారంలో భాగంగా చెరువుపల్లె గ్రామంలో పర్యటించడం జరిగిందన్నారు. అప్పుడు తన కుమారుడికి మతిస్థిమితం సరిగాలేదని చాకలి పుల్లమ్మ తనకు తెలియజేయడంతో రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సహకారంతో అతనికి ప్రతినెల రూ.3వేలు శాశ్వత పింఛన్ ఇస్తున్నామని ఆమె తెలిపారు. ఈ మేరకు చాకలి పుల్లమ్మ సంతోషం వ్యక్తం చేసి మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు

- రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి బీసీ ఇందిరారెడ్డిల ఆధ్వర్యంలో విజేతలకు బహుమతుల ప్రదానం
- ఏర్పాట్లను పరిశీలించిన బీసీ ఇందిరారెడ్డి

టంగుటూరి శీనయ్య



**బనగానపల్లెరూరల్, జనవరి7, ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని బనగానపల్లె పట్టణంలో మహిళలకు ముగ్గుల పోటీలను రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, ఆయన సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ పోటీలను పట్టణంలోని స్థానిక హైస్కూల్ గ్రౌండ్ నందు ఈనెల 8వ తేదిన బుధవారం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగానే మంగళవారం హైస్కూల్ గ్రౌండ్ ఆవరణంలో ముగ్గుల పోటీలు నిర్వహించే ప్రాంతాన్ని బీసీ ఇందిరారెడ్డితోపాటు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, రిటైర్డ్ హెడ్‌మాస్టర్ ఐ.ఎన్.పక్కీరారెడ్డిలు పరిశీలించారు. ముగ్గుల పోటీలు జరిగే ప్రాంతాన్ని గ్రామీణ వాతావరణం తలపించేలా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ బుధవారం ఉదయం 9గంటలకు ముగ్గుల పోటీలు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో విజేతలైన వారికి మొదటి బహుమతి వాషింగ్ మెషిన్, రెండవ బహుమతి జిగ్‌జాగ్ కుట్టు మిషన్, మూడవ బహుమతి ఏయిర్ కూలర్, నాల్గవ బహుమతి కిచెన్ స్టోరేజీ బాక్స్, ఐదవ బహుమతి టేబుల్ ఫ్యాన్ వారికి అందజేయడం జరుగుతుందని బీసీ ఇందిరారెడ్డి తెలిపారు. ముగ్గుల పోటీల్లో పాల్గొనే మహిళలు ముగ్గుపొడి, రంగులు వారే తెచ్చుకోవాలని ఆమె సూచించారు. ఈ పోటీల్లో చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల షేక్షావలి, బాలనాయుడు, కామేష్, ఎస్టీసెల్ కృష్ణ నాయక్, యనకండ్ల ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా సిఆర్‌పి పోస్టులతో.. తమ్ముళ్ల బేరసారాలు..!?

: 2లక్షలు కొట్టు పోస్టు పట్టు?
: ముందే పని చేస్తున్నావా? అయితే 2లక్షలు కప్పం కట్టాల్సిందే ?
: కాసులు కురిపిస్తున్న బదలీలు?

**నంద్యాల,జనవరి 7,ప్రభాతవార్తప్రతినిధి** నంద్యాల జిల్లాలో తెలుగు తమ్ముళ్లకు పొదుపు మండల సమాఖ్యలో ఉన్న సిఆర్‌పి పోస్టులు కాసులు కురిపిస్తు న్నాయి. రూ 2లక్షలు కొట్టు కొరిన చోటుకు వెళ్ల అలా కాక పోతే ఉన్న చోటనే ఉంటావా అయితే 2లక్షలు కొట్టు కాదంటే మరొకరి మీ పోస్టు రడీ అంటు బేరసారాలు కుదిస్తుకుంటే పండుగ చేసుకుంటున్నారనే ఆరోప నులు ఉన్నాయివివరాలోకి వెళ్లితే నంద్యాల జిల్లాలో మండల సమాఖ్య వెలుగు శాఖలో (డ్వామా) లో పని చేస్తున్న సిఆర్‌పిల బదిలీల ప్రక్రియ కొనసాగుతుంది.ఈ బదిలీల్లో శాఖ కంటే తెలుగు తమ్ముళ్లు చెప్పిందే వేదముగా సాగుతుంది. ముఖ్యంగా నంద్యాల నియోజక వర్గంలో తమ్ముళ్ల ఈ బదిలిలలో సంక్రాంతి పండుగ చేసుకుంటున్నారనే ఆరోపనులు మెండు గా వినపడుతున్నాయి.రాష్ట్రంలో కూటిమి ప్రభుత్వం వస్తే వైసిపి ప్రభుత్వంలో పడ్డ కష్టాలు ఉండవని బావించిన కింది స్థాయి సిబ్బందికి కూటమి ప్రభుత్వం కోసం ఎదురు చూశారు. కాని వారి అశలపై తమ్ముళ్ల నీల్లు చల్లుతున్నారనే ఆరోపనలు దండిగా వినిపడుతునా న్నయి. అదికారంలోకి వచ్చిన వెంటనే వారు అడిందే అట పాడిందే పాటగా మారింది.ప్రభుత్వం అద్కిగరమెలోకి వచ్చిన పిదప కొందరు అదికారుల బదిలీలపై నేతలు చీకటి ఒప్పందము కుదుర్చుకని వారికి కాసులు ఇచ్చినవారిరే తమ నియోజకవర్గాలో పోస్టులు ఇచ్చారనే ఆరోపనలు ఉన్నా యి. పోలీసు, రెవెన్యు పంచాయతీ రాజ్, ఒక్కటేమి అన్ని శాఖలో ఉద్యోగులకు నిచ్చిన చోట పోస్టు కావాలనంటే పోస్టును బట్టి రేటుయ నిర్ణయించి మరీ ముక్కుపండి వసూలు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. హోదను బట్టి చీకటి ఒప్పందాలు జరిగాయి.దీనితో ప్రజలకు అదికారులు చుక్కలు చూపిస్తున్నారు. ఏ పని కావాలన్నా లంచాలు ఇచ్చుకోవాల్సిందే అనే రీతిలో పాలన నడుస్తుంది,. కాందటే అ ఫైలు ఎన్ని రోజులైన అక్కడే ఉంటుంది. ఒక నియోజ వర్గంలో కిల్లీ కొట్టు మటన కొట్టు,చికెన్ కొట్టులు దుఖానాలు కూడా పొట్టేలు, కోడిని బట్టి రేటు ఇవ్వాల్సిందు అనే కండీషన్ పెట్టినట్లు తెలుస్తోంది. గత వైసిపి ప్రభుత్వం వారిక ఇచ్చారు కదా మాకు ఎందుకు ఇవ్వరనే ముక్కపిండి వసూలు చేస్తున్నారనే అరోపనలు ఉన్నాయి. చిన్న పోస్టుకు అయిన సరే మినమం రూ 40 వేలు ఇచ్చేకో వాల్సిందే అనే అరోపనులు ఉన్నాయి. ఇటీవల రాష్ట్రం వ్యాప్తంగా మెపా ్మలో పని చేస్తున్న సిఅర్‌పిలు కొందరకు వైసిపి అదికారము కోసంమరీ దగ్గరుండి ఒట్టు వేయించారనే ఆరోప నలు ఉన్నాయి. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం సిఅర్‌పిలను బదలీ చేస్తున్నాట్టు సమాచారము రావడముతో ఈ బదలీలు ఉత్వరు ్వలు ఎవరికి తెలియకుండా నంద్యాల తమ్ము ళ్లు వసూలు కార్యక్రమం మొదలు పెట్టినట్లు సమాచారం అందుకు రు 2లక్షలు ఇస్తే ఉన్న చోటనే ఉంటారు లేదంటే మామూలు గ్రామాకు వెళ్లుతారని బేరసాలు చేస్తున్నట్లు సమాచారము.నంద్యాలలో ఉండాలంటే 2లక్షలు కొట్టు పోస్టు పట్టు అనే రీతి లతో ప్రతివార్డులో తమ్ముళ్ల బేరాలు మొదలు పట్టినట్లు సమాచారము ఇదే తంతు జిల్లా వ్యాప్తంగా చోటు చేసుకుంటున్నట్లు సమాచారము మొత్తం మీద సంక్రాంతి పండుగ తమ్ముళ్లుకు వారం ముందే వచ్చినట్లు అయిందిని సమాచారము?

## రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అధికారులు



**బనగానపల్లెరూరల్, జనవరి7, ప్రభాతవార్త:** రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిని పలువురు శాఖలకు చెందిన అధికారులు, తేదేపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి నోటు పుస్తకాలతో, పెన్నులతో ఆయనకు నూతన సంవత ్సర శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం మంత్రి క్యాంప్ కార్యాలయం నందు మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిని జోలాపురం గ్రామానికి చెందిన నర్ల మదన్‌మోహన్‌రెడ్డి, గుడిపాటి తిమ్మారెడ్డిలతోపాటు పలువురు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రికి నోటుపుస్తకాలను అందజేశారు. అలాగే మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిని జెడ్పీ సీఈవో నరసారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిని అటవీశాఖ అధికారులు, అటవీశాఖ అధికారులు, సిబ్బంది, బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివార్లలో వెలసిన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయ అర్చకులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి స్వామి వారి జ్ఞాపికను అందజేసి తీర్థప్రసాదాలను అందజేశారు.

## ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతిఒక్కరు సహకరించాలి - డోన్ డీఎస్పీ శ్రీనివాసులు




**బనగానపల్లె, జనవరి7, ప్రభాతవార్త:** బనగానపల్లె పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో అన్ని రకాల వ్యాపారస్తులతో సే నో ప్లాస్టిక్ అనే నినాదంతో ప్లాస్టిక్ వ్యతిరేక కార్యక్రమాన్ని డోన్ డీఎస్పీ శ్రీనివాసులు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ క్యాన్సర్‌కు మూలమైన ప్లాస్టిక్‌ను నిర్మూలించి మన ఆరోగ్యాలను కాపాడుకుందామని ఆయన పేర్కొన్నారు. ప్లాస్టిక్ నిర్మూలనలో బనగానపల్లె ఆదర్శంకావాలన్నారు. మన బనగానపల్లె మన ఆరోగ్యం స్ఫూర్తిగా ప్రారంభమైన ఈ ఉద్యమం భవిష్యత్తులో నంద్యాల జిల్లాలోనే ఆదర్శంగా నిలవాలన్నారు. ప్లాస్టిక్‌రహిత సమాజాన్ని తీసుకురావాలంటే ప్రతిఒక్కరి సహకారం అవసరమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డి బనగానపల్లె పట్టణంలో ప్లాస్టిక్‌రహిత బనగానపల్లె లక్ష్యంగా నా బనగానపల్లె నా ఆరోగ్యం పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమం చాలా మంది విద్యార్థుల్లో మార్పు కనిపిస్తుందన్నారు. ప్రతినెల ఒక ఇంట్లో ఒక కేజి ప్లాస్టిక్ వస్తుందని ఒక్క బనగానపల్లెలోనే ప్రతినెల 5టన్నుల ప్లాస్టిక్ వస్తుందన్నారు. తాజాగా బనగానపల్లెలో వ్యాపారస్తులు, ప్రజలంతా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి సహకరించాలని ఆయన కోరారు. బనగానపలె ్ల పట్టణంలోని ఉన్న వస్త్ర వ్యాపారులు, కిరాణ, బేకరి, కూరగాయల వ్యాపారస్థులందరూ ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేయాలని ఆయన తెలిపారు. ప్లాస్టిక్ కవర్లల్లో వ్యర్థాలు వేస్తున్నారని దీని ్న ఆవులు తిని ప్రమాదాలకు గురవుతున్నయన్నారు. మూగ జీవాలు ఈ ప్లాస్టిక్ వల్ల చనిపోతున్నయన్నారు. రానున్న సంక్రాంతి పండుగ లోపు పట్టణంలో ప్లాస్టిక్‌ను వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని ఆయన వ్యాపారస్తులకు తెలియజేశారు. అలాగే ప్లాస్టిక్ కవర్ల వల్ల కలిగే ఇబ్బందులను స్క్రీన్ పై వ్యాపారస్తులకు చూపించి అవగాహన కల్పించారు. ఈ మేరకు డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ ప్రవీణ్ కుమార్‌లను హోటల్ అసోసియేషన్ సభ్యులు సయ్యద్ హైదర్‌తోపాటు పలు వ్యాపారస్తులు శ్రావణ్ కుమార్,నాయక్, ప్రసాద్, రవికుమార్, ఫణీంద్ర, జకా ్క శ్రావణ్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐలు ప్రవీణ్ కుమార్, మంజునాథరెడ్డి, ఎస్ఐలు దుగ్గిరెడ్డి, బి.టి.వెంకటసుబ్బయ్య, రాజారెడ్డి, మండి మర్చంట్ అసోసియేషన్ సభ్యులు జక్కా శ్రావణ్ కుమార్, హోటల్ అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ హైదర్, మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు ఫణీంద్ర, క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గుండా రవికుమార్, పట్టణంలోని పలు వ్యాపారస్తులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.